1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కరీంనగర్
శుక్రవారం | మార్చి 21, 2025 | www.navatelangana.com

ఆశాలపై వేధింపులను ఆపాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ముకుందరెడ్డి
- డీఎంహెచ్ఓ ఆఫీస్ ఎదుట ధర్నా



నవతెలంగాణ - కరీంనగర్

పెండింగ్ లెప్రసి బిల్లులు విడుదల చేయాలని, ప్రస్తుత సర్వే వేధింపులను ఆపాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు గిట్ల ముకుందరెడ్డి అన్నారు. 2022, 23, 24 సంవత్సరాల సంబంధించిన బిల్లులు ఇవ్వకుండా ఆశా కార్యకర్తలను చాలా ఇబ్బందుల గురిచేస్తున్నారని అన్నారు. అధికారుల వేధింపులను అరికట్టాలని గురువారం జిల్లా డీఎంహెచ్ఓ కార్యాలయం ఎదుట ఎండలో దాదాపు రెండు గంటల పాటు ధర్నా చేశారు. ధర్నా వద్దకు చేరుకున్న డీఎంహెచ్వో డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ.. బిల్లుల విషయం ప్రస్తుతం ఎప్పుడు వస్తాయో తెలియదు, వచ్చాక వెంటనే మీ ఖాతాలో జమ చేస్తామని తెలియజేశారు. నిర్దిష్టమైన హామీ రాకపోవడం వల్ల ఆశా కార్యకర్తలు కరాకండిగా ప్రస్తుత సర్వేను పెండింగ్ బిల్లులు వచ్చే వరకు ప్రస్తుత సర్వే చేయమని తెలిపారు. లెప్రసీ సర్వే చేస్తున్న ఆశ కార్యకర్తకు ప్రతి సంవత్సరం 1050 చొప్పున ఇవ్వాలి అంటే 649 ఆశ వర్కర్స్‌కి రూ.681450 ఇవ్వాలని, ఈ పద్ధతి ప్రకారం నాలుగు సంవత్సరాలు పెండింగ్ బిల్లులు ఇవ్వాలని, ఇంత అమౌంట్ డీఎంహెచ్ఓ దగ్గర పెట్టుకొని ఆశా కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేయడం బాధాకరం అన్నారు. అనేక జిల్లాలో లేప్రసి బిల్లులు ఇచ్చారు కానీ మన జిల్లాలో బిల్లులు మంజూరైనట్టు కమిషనర్ నుంచి ఆదేశాలు, సర్క్యులర్స్ ఉన్నాఇప్పటి వరకు బిల్లులు ఇవ్వలేదు అన్నారు. కొన్ని జిల్లాల్లో ప్రస్తుతం చేస్తున్న సర్వే కూడా ముందుగానే బిల్లులు ఇచ్చిన పరిస్థితి ఉన్నది కానీ మన జిల్లాలో మూడు సంవత్సరాల లెప్రసి బిల్లులను పెండింగ్లో పెట్టి ప్రస్తుతం లేప్రసి సర్వే చేయాలని జిల్లా స్థాయి నుంచి కింది స్థాయి అధికారుల వరకు ఆశా కార్యకర్తల మీద అనేక ఇబ్బందులు గురి చేస్తున్నారని అన్నారు. దీన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని, వెంటనే మీరు ఆ బిల్లులను విడుదల చేసి ప్రస్తుత సర్వేకి నిధులు విడుదల చేయాలన్నారు. అప్పటివరకు మేము ఈ సర్వేను చేయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు రంగమైన శారద, జిల్లా ప్రధాన కార్యదర్శి మారేళ్ల శ్రీలత, నాయకులు రాజమణి, లత, సత్యలక్ష్మి, లక్ష్మి, శంకరమ్మ రజిత, పద్మ, ప్రియాంక, స్వప్న, సుజాత, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఎంహెచ్ఓ

అచీవర్స్ విద్యార్థుల ఘనత..

నవతెలంగాణ - కరీంనగర్



హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో జరిగిన ఎస్ఆర్ఎఫ్ రాష్ట్రస్థాయి అవార్డుల కార్యక్రమంలో అచీవర్స్ పాఠశాలకు ఎందిన పి.శ్రీనిధి ఏడో తరగతి, ఎస్.కార్తికేయ నాలుగో తరగతి అవార్డులు సొంతం చేసుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జీవన్ లాల్ ఐటీ కమిషనర్ తెలంగాణ ఏపీ, ఎస్ఆర్ఎఫ్ ఒలంపియాడ్ ఫౌండర్ తుమ్మ అమరేష్ చేతుల మీదుగా అవార్డులు స్వీకరించారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో విద్యార్థులను అతిథులు, పాఠశాల డైరెక్టర్ సీహెచ్.వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ పల్లవి, పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు అభినందించారు.

నేటి నుంచి పదోతరగతి పరీక్షలు ప్రారంభం

12,516 మంది విద్యార్థులు.. 73 కేంద్రాలు
144 సెక్షన్ అమలు, సీసీ కెమెరాలతో నిఘా

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

పదోతరగతి పరీక్షలు నేటి (శుక్రవారం) నుంచి ప్రారంభం కానున్నాయి. కరీంనగర్ జిల్లాలో 12,516 మంది రెగ్యులర్ విద్యార్థులు, 24 మంది ప్రైవేట్ విద్యార్థులు ఈ పరీక్షలను రాయనున్నారు. వీరికోసం 73 పరీక్షా కేంద్రాల్లో అధికారులు ఏర్పాట్లు చేశ్శారు. కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడంతోపాటు, పోలీసు, వైద్య సిబ్బందిని ఏర్పాటు చేశారు. నేటి నుంచి వచ్చే నెల 2వరకు పరీక్షలు జరగనున్నాయి. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించామని కరీంనగర్ జిల్లా విద్యాధికారి జనార్ధన్‌రావు తెలిపారు.

గంట ముందే అనుమతి.. మొబైల్ నిషేధం

ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం12.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. విద్యార్థులను గంట ముందుగానే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారు. పరీక్షలు సజావుగా నిర్వహణ కోసం అధికారులు కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లను అనుమతించరు. విద్యార్థులు పాఠశాల యాజమాన్యాలతో సంబంధం లేకుండా డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.బీఎస్ఈ.తెలంగాణ.జీవోవీ.ఇన్ లేదా డీజీఈ తెలంగాణ వైబ్‌సైట్ నుంచి హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసుకుని ప్రింట్ తీసుకోవచ్చు.



పరీక్షా కేంద్రంలో ఏర్పాట్లు..

ప్రత్యేక హెల్ప్ లైన్....

పరీక్షల పర్యవేక్షణకు 73 మంది చీఫ్ సూపరింటెంట్లు, 73 మంది డిపార్టుమెంటల్ అధికారులు నియమితులయ్యారు. అదనంగా, ప్రతి కేంద్రానికి ఒక్కో సిట్టింగ్ స్క్వాడ్ సభ్యుడిని నియమించారు. జిల్లా విద్యాశాఖ జేడీ రాజీవ్ స్వయంగా జిల్లాకు వచ్చి పర్యవేక్షణ చేయనున్నారు. కాపీ నియంత్రణకు నాలుగు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు రంగంలోకి దిగనున్నాయి. మొత్తం 694 మంది ఇన్విజిలేటర్లు విధులు నిర్వర్తిస్తారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా విద్యాశాఖ హెల్ప్‌లైన్ నంబర్ 94411 30978 ఏర్పాటు చేసింది.

జవాబు పత్రాల బుక్‌లెట్ల మార్పు..

ఈసారి విద్యార్థులకు 24 పేజీలతో కూడిన జవాబు పత్రాల బుక్‌లెట్లు అందజేయనున్నారు. ఈ బుక్‌లెట్లను జిల్లా విద్యాశాఖ కార్యాలయం నుంచి తీసుకెళ్లే బాధ్యత ఉపాధ్యాయులదే.

రవాణా - విద్యుత్ సమస్యలపై ప్రత్యేక దృష్టి

పరీక్షల సమయంలో విద్యార్థులకు రవాణా అవాంతరాలు కలగకుండా ఆర్టీసీ బస్సులను అందుబాటులో ఉంచారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా విద్యుత్ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది.విద్యార్థులు ఏలయినా అవగాహన సమస్యలు ఎదుర్కొంటే ముందస్తుగానే పరీక్షా కేంద్రాలను సందర్శించి, అవసరమైన ఏర్పాట్ల గురించి తెలుసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

వేసవిలో పశువుల సంరక్షణకు జాగ్రత్తలు పాటించాలి

మొలంగూర్ పశు వైద్యాధికారి
డాక్టర్ మాధవరావు



నవతెలంగాణ - శంకరపట్నం

వేసవిలో పశువుల సంరక్షణకు జాగ్రత్తలు పాటించాలని శంకరపట్నం మండలంలోని మొలంగూర్ పశు వైద్యాధికారి డాక్టర్ మాధవరావు తెలిపారు. అనేక సీజనల్ వ్యాధులు వస్తాయి కాబట్టి ముందస్తు చర్యలు తీసుకోవాలని నవతెలంగాణ ఇంటర్వ్యూలో తెలిపారు.

వేసవికాలంలో పశువులకు ప్రధానంగా గాలికుంటు వ్యాధి, నీలి నాలుక వ్యాధి, నట్టల వ్యాధి మరియు వేడి ఒత్తిడి వంటివి వస్తాయి. గాలికుంటు వ్యాధిలో పశువుల నోటిలో, గిట్టలపై పుండ్లు ఏర్పడతాయి. నీలి నాలుక వ్యాధిలో నాలుక నీలి రంగులోకి మారుతుంది. నట్టల వ్యాధిలో పశువుల జీర్ణవ్యవస్థ ప్రభావితమవుతుంది. వేడి ఒత్తిడిలో పశువులు నీరసంగా, ఆయాసంగా ఉంటాయి. పశువులకు గాలికుంటు వ్యాధి, నీలి నాలుక వ్యాధికి టీకాలు వేయించాలి. నట్టల వ్యాధికి క్రమం తప్పకుండా డీవార్మింగ్ చేయాలి. వేడి నుండి రక్షించడానికి నీడను అందించాలి. తగినంత నీరు అందుబాటులో ఉంచాలి. సమతుల ఆహారం అందించాలి. పశువుల పాకలను శుభ్రంగా ఉంచాలి. పశువులకు ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే పశువైద్యుడిని సంప్రదించాలి. పశువైద్యుడు వ్యాధిని నిర్ధారించి తగిన చికిత్సను అందిస్తారు. రైతులు పశువుల ఆరోగ్యాన్ని కాపాడటానికి కొన్ని అదనపు జాగ్రత్తలు తీసుకోవచ్చు. పశువులకు శుభ్రమైన, తాజా నీరు అందించాలి. పశువులకు నాణ్యమైన, సమతుల ఆహారం అందించాలి. పశువుల పాకలను క్రమం తప్పకుండా శుభ్రం చేయాలి.

జోష్ నింపిన అల్ఫోర్స్ 'బ్లింక్'



నవతెలంగాణ - కరీంనగర్

అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ వార్షికోత్సవం 'బ్లింక్' పేరుతో వావిలాలపల్లిలోని పాఠశాల ప్రాంగణంలో గురువారం వైభవంగా నిర్వహించారు. శాతవాహన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లడారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి.నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయడమే తమ విద్యాసంస్థ ప్రధాన లక్ష్యమని చెప్పారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థుల పాల్గొన్నారు.

చందా న్యూరో ఆస్పత్రి ఆధ్వర్యంలో హెల్మెట్‌లు పంపిణీ

వాహనదారులకు అవగాహనా కార్యక్రమం

నవతెలంగాణ - కరీంనగర్



కరీంనగర్‌లో జగిత్యాల రోడ్డులోని చందా న్యూరో కేర్ సెంటర్ ఆధ్వర్యంలో ప్రపంచ తల ప్రమాద అవగాహన దినోత్సవం సందర్భంగా ఉచితంగా హెల్మెట్‌లు పంపిణీ చేశారు. హెల్మెట్ వినియోగంపై ప్రజల్లో చైతన్యం కల్పిస్తూ, రోడ్డు ప్రమాదాల తీవ్రతను తగ్గించేందుకు ఆసుపత్రి ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. ఆస్పత్రి చైర్మన్ జయ, శంకర్‌రావు, యాంటీ కరప్షన్ టీం ఇండియా వ్యవస్థాపక అధ్యక్షుడు గన్ శాం ఓజా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ హెల్మెట్ ధరించడాన్ని వాహనదారులు నిర్లక్ష్యం చేస్తున్న తీరు ఆందోళనకరం అన్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని సూచించారు. ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ చందా శ్రీనివాసరావు మాట్లాడుతూ మెదడు మన శరీరానికి అత్యంత కీలకమైన అవయవమని, తలకు తగిలే గాయాలు జీవితాంతం దుష్పరిణామాలకు దారితీస్తాయన్నారు. హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు. ప్రముఖ రేడియాలజిస్ట్ డాక్టర్ లీల శర్వాణి, ఫిజీషియన్ డాక్టర్ స్వాతి మాట్లాడారు. కార్యక్రమంలో ఆస్పత్రి ఇన్‌చార్జి రాజేష్, సిబ్బంది, వివిధ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



ట్యాంక్ బండ్‌పై ఠానూ నాయక్ విగ్రహాన్ని పెట్టాలి

తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బీమా సాహెబ్

నవతెలంగాణ - కరీంనగర్

ట్యాంక్ బండ్‌పై ఠానూ నాయక్ విగ్రహాన్ని పెట్టాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బీమా సాహెబ్ అన్నారు. తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోడ మోహన్ నాయక్, బీమా సాహెబ్ మాట్లాడారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో విరోచితంగా పోరాడిన యోధుడు కామ్రేడ్ ఠానునాయక్ అని కొనియాడారు. కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం తదితరులు పాల్గన్నారు.

పశువైద్యాధికారులకు శిక్షణా శిబిరం

నవతెలంగాణ - రామడుగు



ప్రాంతీయ పశుసంవర్ధక శిక్షణా కేంద్రం కరీంనగర్, పశు వైద్య, పశుసంవర్ధక శాఖ రామడుగు అధ్వర్యంలో రాష్ట్రంలో నూతనంగా నియమితులైన పశువైద్య సహాయ శస్త్ర చికిత్సకులకు (పశువైద్య అధికారులకు) శిక్షణా శిబిరం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండలలోని దత్తోజిపేట గ్రామంలో మెగా పశు సంతానోత్పత్తి, గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి రాష్ట్రస్థాయి నిపుణుడు, రిటైర్డ్ సంయుక్త సంచాలకుడు డాక్టర్ జీవీకె.శర్మ హాజరై పలు అంశాలను వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రాంతీయ పశు సంవర్ధక శిక్షణా కేంద్రం సహాయ సంచాలకుడు డాక్టర్ యన్.లింగారెడ్డి, డాక్టర్ యం.కోటేశ్వర్‌రావు, డాక్టర్ సీహెచ్.సాయిచైతన్య, డాక్టర్ వి.దివ్య, రామడుగు పశువైద్య అధికారి డాక్టర్ ఇ.అనిల్ కుమార్, వివిధ జిల్లాల నుండి నూతనంగా నియమితులైన 25 మంది పశువైద్యాధికారులు, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కాలువ గేట్లు ఎత్తివేస్తాం.. అవసరమైతే పగులకొడతాం!

బీసీలకు నిధులు ఎక్కడ
మానేరు రివర్ ఫ్రంట్ పనులపై నిర్లక్ష్యం
ఎమ్మెల్యే గంగుల కమలాకర్



నవతెలంగాణ - కరీంనగర్

కరీంనగర్ రూరల్ మండలానికి డీ-89 కాలువ ద్వారా రావాల్సిన వాటా సాగునీరు అందకపోతే రెగ్యులేటర్ గేట్లను ఎత్తివేస్తామని, అవసరమైతే వాటిని పగులకొడతామని కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. కరీంనగర్ జిల్లా నుంచి గొప్ప మంత్రులు ఉన్నా, ఈ బడ్జెట్‌లో జిల్లాకు ఒక్క పైసా కేటాయించలేదని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ప్రతి బడ్జెట్‌లో కరీంనగర్ ప్రాధాన్యం దక్కించుకుందని, ఈసారి నిధుల కేటాయింపులో పూర్తిగా విస్మరించారని అన్నారు. కాకతీయ కాలువ 116 క్రాస్ జంక్షన్ వద్ద సాగునీటి సరఫరాలో అధికార యంత్రాంగం సమన్వాయం పాటించకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. అధికారుల అజాగ్రత్త వల్ల పంటలు ఎండిపోతున్నాయని, వెంటనే సమస్య పరిష్కరించకపోతే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

బడ్జెట్‌లో బీసీలకు కనీసం తగిన నిధులు కేటాయించలేదని గంగుల మండిపడ్డారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు చేస్తామన్నారు, కాని బడ్జెట్‌లో అసలు నిధులే లేవు. కాంట్రాక్టు పనుల్లో బీసీలకు ప్రాధాన్యం ఇస్తామని కామారెడ్డి డిక్లరేషన్ ప్రకటించినప్పటికీ, ఆ అమలే కనిపించదని విమర్శించారు. కరీంనగర్ నగర అభివృద్ధికి బీఆర్ఎస్ హయాంలో రూ. 350 కోట్లు తీసుకువచ్చామని, 2023 డిసెంబర్ వరకు వేగంగా పనులు సాగాయని గంగుల గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అన్ని పనులు నిలిచిపోయాయి. అద్భుతంగా అభివృద్ధి చెందుతున్న నగరాన్ని కాంగ్రెస్ వెనక్కి తొక్కుతోంది అని విమర్శించారు. మానేరు నదిపై నిర్మాణంలో ఉన్న మానేరు రివర్ ఫ్రంట్ ప్రాజెక్టుకు నిధుల కేటాయింపుపై ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహించిందని ఆరోపించారు. ఎలాంటి ఆటంకాలు లేకుండా పనులు పూర్తిచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు హరిశంకర్, రుద్రరాజు, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు రాయితీపై యంత్రాలు



నవతెలంగాణ - హుజురాబాద్

వ్యవసాయ యంత్రీకరణ ఉప పథకం (ఎస్ఎంఏఎ) కింద వ్యవసాయ పనిముట్లు, యంత్రాలు అందించుటకు మహిళా రైతుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని హుజురాబాద్ సహాయ వ్యవసాయ సంచాలకులు సునీత ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 50శాతం సబ్సిడీ ఇచ్చేందుకు ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు వచ్చాయని అన్నారు. హుజురాబాద్ డివిజన్ పరిధిలో హుజురాబాద్, జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక సైదాపూర్ మండలాలలో బ్యాటరీ స్ప్రేయర్స్-32, పవర్ స్ప్రేయర్స్- 32 రోటవేటర్స్-20 మరియు డిస్క్ హ్యారోస్ /కల్టివేటర్స్ ఫ్లవు/ కేజ్ వీల్స్-22 పనిముట్లు రాయితీపై ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాయని అన్నారు. ఆసక్తి ,అర్హత గల రైతులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని దరఖాస్తు ఫారం తో పాటు కొత్త పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్, ట్రాక్టర్‌తో పని చేయు యంత్రాలకు ట్రాక్టర్ రిజిస్ట్రేషన్ పత్రాలు జతచేసి ఆయా మండల వ్యవసాయ కార్యాలయంలో ఇవ్వాలని తెలిపారు.

బెజ్జంకి మండలానికి రూ.2 కోట్లు మంజూరు

నవతెలంగాణ - తిమ్మాపూర్

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) కింద బెజ్జంకి మండలంలో సీసీరోడ్లు, డ్రైనేజీల నిర్మాణం కోసం సిద్దిపేట జిల్లా నుంచి 2 కోట్ల రూపాయలు మంజూరైనట్టు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. బెజ్జంకికి రూ.30 లక్షలు, దాచారానికి రూ.30 లక్షలు, గుండారానికి రూ.20 లక్షలు, కల్లెపల్లికి రూ.20 లక్షలు, లక్ష్మీపూర్ కు రూ.20 లక్షలు, రేగులపల్లికి 10 లక్షలు, తోటపల్లికి రూ.0 లక్షలు, వీరాపూర్ కు 10 లక్షలు, దేవక్కపల్లికి 10 లక్షలు, బేగంపేటకు రూ.20లక్షలు, వడ్లూర్ కు 20 లక్షలు మంజూరైనట్టు ఎమ్మెల్యే వివరించారు.

తిమ్మాపూర్ మండలానికి రూ 48.15 లక్షల జడ్పీ నిధులు

తిమ్మాపూర్ మండలానికి జిల్లా పరిషత్ సాధారణ నిధుల నుంచి 48.16 లక్షల రూపాయలు మంజూరయ్యాయి. ఈ మేరకు పరిపాలన అనుమతులు లభించినట్టు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు.

విద్యుత్ శాఖ అధికారుల పొలం బాట



రైతులతో మాట్లాడుతున్న అధికారులు

నవతెలంగాణ - మానకొండూర్

విద్యుత్ శాఖ అధికారులు గురువారం పొలంబాట కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని చెంజర్ల సబ్ స్టేషన్ పరిధిలోని గట్టుదుద్దెనపల్లి గ్రామంలో విద్యుత్ శాఖ ఏ డీ ఈ, శ్రీనివాస్, ఏఈ లక్ష్మణమూర్తి పర్యటించి రైతులకు పలు విషయాలు వివరించారు. విద్యుత్ సమస్యలపై అధికారులు, సిబ్బంది స్పందించకుంటే టోల్ ఫ్రీ నెంబర్ 1912కు రైతులు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు.

యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

నవతెలంగాణ - వీణవంక



వీణవంక మండలాలతో పాటు పలు గ్రామాలకు పగలు రాత్రి తేడా లేకుండా ఇసుక అక్రమ రవాణా కొనసాగుతుంది. సంబంధిత అధికారులు నిఘా పెట్టకపోవడంతో ఇసుక వ్యాపారులు ధనార్జనే ధ్యేయంగా ఎలాంటి అనుమతి లేకుండా ఇష్టరాజ్యంగా ఇసుక దందా కొనసాజగిస్తున్నారు. ఇసుక రవాణా చేస్తున్న వాహనాలకు ఎలాంటి నెంబర్ ప్లేట్లు లేకుండా సౌండ్ సిస్టంతో ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు.గ నెంబర్ ప్లేట్ లేని ఇసుక ట్రాక్టర్లు ఎక్కువగా మైనర్లు నడపడం విశేషం. వీరు అతివేగంగా వాహనాలు నడపడం వల్ల ఇతర వాహనదారులకు, గ్రామ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఓవర్ స్పీడ్ తో ఫోన్ మాట్లాడుకుంటూ డ్రైవింగ్ చేస్తూ వచ్చే ఇసుక ట్రాక్టర్లను చూసి ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు.

ఎస్సారార్ కళాశాల అధ్యాపకుల వినూత్న ప్రచారం

పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు కరపత్రాలు పంపిణీ

నవతెలంగాణ - గంగాధర

నాణ్యమైన డిగ్రీ విద్య కోసం కరీంనగర్ నగరంలోని శ్రీ రాజ రాజేశ్వర ప్రభుత్వ అటనామస్ (స్వయం ప్రతిపత్తి) ఎస్సారార్ కళాశాలలో చేరాలంటూ ఆ కళాశాల అడ్మిషన్ల అధ్యాపకుల బృందం గంగాధర మండలం మధురానగర్ చౌరస్తాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు కరపత్రాలు అందిస్తూ వినూత్న ప్రచారం చేపట్టింది. అదనపు పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ ఎం మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఎస్సారార్ కళాశాల అడ్మిషన్ల బృందం సభ్యులు రాజేందర్, పూర్ణచందర్, నిఖిలేందర్‌రెడ్డి మండలంలోని ఆదర్శ పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు కర పత్రాలను పంపిణీ చేశారు. విద్యార్థుల దోస్త్ వెబ్సైట్ ద్వారా ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకుని కళాశాల అడ్మిషన్లు పొందాలని కోరారు.



విద్యార్థులకు కరపత్రాలు ఇస్తున్న అధ్యాపకులు

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యా బోధన : ఎంఈఓ మంతెన హేమలత

నవతెలంగాణ - జమ్మికుంట



ప్రయివేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధన చేస్తున్నట్లు జమ్మికుంట ఎంఈఓ మంతెన హేమలత అన్నారు. గురువారం మండలంలోని మాచనపల్లి ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు వేణుమాధవ్ అధ్యక్షతన ఘనంగా పాఠశాల వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆమె హాజరై మాట్లాడారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు నల్లగొండ సదానందం, ఉపాధ్యాయ సంఘం నాయకులు ఆదర్శన్‌రెడ్డి, రవీందర్, ఎం.నాగరాజు, తాళ్ల తిరుపతి, తోట వేణుగోపాల్, నరహరి, రాజేంద్ర కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'అవినీతిపై ప్రశ్నిస్తే దాడులా'

నవతెలంగాణ - మానకొండూర్




మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే

ప్రజా పాలనలో అవినీతిపై ప్రశ్నిస్తే ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తన అనుచరులతో తనపై దాడులు చేయించడానికి యత్నించాడని మాజీ ఎమ్మెల్యే రసమయి అన్నారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. బుధవారం గుండారంలోని తన ఇంటిపై కవ్వంపల్లి సత్యనారాయణ తన అనుచరులతో దాడికి యత్నించారని, ప్రజపాలనలో ప్రశ్నిస్తే దాడులా చేస్తారా అని మండిపడ్డారు. తనపై ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసిన నిరంతరం ప్రజల గొంతుకగా కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ఉంటానన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూల వేసి కవ్వంపెల్లి సత్యనారయణ గారికి మంచి బుద్ధి ప్రసాదించాలని వినతిపత్రం సమర్పించారు. సమావేశంలో కరీంనగర్, సిరిసిల్ల బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జివి.రామకృష్ణారావు, తోట ఆగయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు సన్మానం


నవతెలంగాణ - హుజురాబాద్



హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కె.సమ్మయ్యను 19వ వార్డు కాంగ్రెస్ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. వార్డు అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సొల్లు బాబు, 19వ వార్డు అధ్యక్షురాలు గోస్కుల నాగమణి, పార్టీ మండల అధ్యక్షురాలు రాధా, సీనియర్ నాయకులు గోస్కుల మధుకర్, మల్లీశ్వరి పాల్గొన్నారు.

హోంగార్డ్ కుటుంబానికి యువజన కాంగ్రెస్ ఆర్థిక సహాయం

నవతెలంగాణ - కరీంనగర్



నగరంలో 14వ డివిజన్‌కు చెందిన హోంగార్డ్ మొగిలి అంజయ్య ఇటీవల ఆర్థిక ఇబ్బందులతో తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడు. ఆయన కుటుంబాన్ని జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్ పరామర్శించి రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందించారు. ప్రభుత్వం వెంటనే ఆదుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. నాయకులు మడుగుల ప్రవీణ్, జాఫర్, ఒల్లెందుల అనిల్, నాగరాజు, ప్రశాంత్, అనిల్ పాల్గొన్నారు.

పది పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు : ఎంఈవో

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం
మండలంలో గల మోడల్ స్కూల్ ఇబ్రహీంపట్నం, జడ్పీహెచ్ఎస్ గోధూర్ పాఠశాలలో శుక్రవారం నుండి జరగబోయే పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేసినట్టుగా మండల విద్యాధికారి బందారి మధు తెలిపారు. గురువారం పరీక్షా కేంద్రాలలో ఏర్పాట్లను పరిశీలించిన సందర్భంగా మాట్లాడుతూ మోడల్ పాఠశాలలో 226 మంది విద్యార్థులు. గోధూర్ పాఠశాలలో 91 మంది విద్యార్థులు పరీక్షల రాయబోతునారని, మొత్తం 317 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారని తెలిపారు. విద్యార్థులు, విధులు నిర్వహించేటువంటి ఉపాధ్యాయులు ఎవరు కూడా మొబైల్ ఫోన్స్, ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రాల్లోకి తీసుకురాకూడదని తెలిపారు.



సింగరేణి ఉద్యోగాన్ని వరంలా భావించాలి

నవతెలంగాణ-యైటింక్లైన్ కాలనీ
సింగరేణి ఉద్యోగాన్ని ఓ వరంలా భావించి పని చేయాలని ఆర్జీ-2 జీఎం బండి వెంకటయ్య అన్నారు. ఆర్జీ-2 జీఎం కార్యాలయం నందు గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో కారుణ్య నియామకాలలో భాగంగా చనిపోయిన /మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన 11 మంది మాజీ ఉద్యోగుల వారసులకు ఆయన నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారసత్వంగా మీ తల్లిదండ్రులు అందించిన ఈ ఉద్యోగాన్ని సద్వినియోగం చేసుకోవాలని, గైర్హాజరు లేకుండా మంచి క్రమశిక్షణతో సీనియర్ ఉద్యోగుల సూచనలు అధికారుల ఆదేశాలను పాటిస్తూ రక్షణతో పని చేయలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, ఎస్ఓటు జీఎం ఏం.రాముడు, డిజీఎం (పర్సనల్), అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, పాల్గొన్నారు.


ఉద్యోగ నియామక పత్రం అందుకుంటున్న యువతి

నాగాలు పోకుండా ఉద్యోగం చేయాలి

వీకేపీ గని మేనేజర్ రవి కిరణ్

నవతెలంగాణ-యైటింక్లైన్ కాలనీ
నాగాలు పోకుండా ఉద్యోగం చెయ్యాలని వీకేపీ గని మేనేజర్ రవి కిరణ్ అన్నారు.ఆర్జీ-2 ఏరియా వకీల్‌పల్లి గనులో పని చేస్తూ 2024లో 45 మంది,2025లో 44 మంది గైర్హాజరు ఉద్యోగులకు,వారి కుటుంబ సభ్యులకు గురువారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి భార్య బిడ్డల పోషణను బాధ్యత నెరిగి వారి వారి ఉద్యోగాలను చక్కగా నిర్వర్తించాలని ఏదైనా సమస్య వుంటే వెంటనే అధికారులను కలిసి నివృతి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీవైపీఎం శ్యామ్ ప్రసాద్, జీఎం కమిటీ సభ్యులు మామిడి మహేందర్, వెల్ఫేర్ విభాగం క్లర్క్ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ కథనానికి స్పందన

నవతెలంగాణ-ముత్తారం:
ముత్తారం మండలంలోని పోతారం గ్రామానికి వెళ్లే రహదారి పక్కనే ఉన్న 11 కెవి విద్యుత్ లైన్‌కు తీగ జాతికి చెందిన మొక్క కరెంట్ పోల్‌తోపాటు విద్యుత్ తీగలపై పారింది. దీనిపై ఈ నెల 18 మంగళవారం నవతెలంగాణ దినపత్రికలో 'పొంచి ఉన్న ప్రమాదం' అనే వార్త కథనాన్ని ప్రచురించడం జరిగింది. స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు మంగళ వారం రోజున కరెంట్ పోల్‌తోపాటు విద్యుత్ తీగలపై పారిన తీగజాతి మొక్కను తొలగించారు. సమస్య పరిష్కారానికి కృషి చేసిన నవతెలంగాణ దినపత్రికకు పలువురు కృతజ్ఞతలు తెలిపారు.



బీఆర్ఎస్ మండల అధ్యక్షుడికి పరామర్శ

నవతెలంగాణ-ముత్తారం:
మండలంలోని ఓడేడు గ్రామానికి చెందిన వేల్పుల పెద్ది రాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబానికి 4వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నరెడ్ల రమేష్, నాయకులు రాములు, సదానందం, గణేష్ ఉన్నారు.


ఆర్థిక సహాయం అందజేస్తున్న కిషన్ రెడ్డి

వైభవంగా లక్ష్మీదేవర బోనాల జాతర ప్రారంభం

నవతెలంగాణ-ముత్తారం
మండలంలోని పారుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని శాత్రాజుపల్లి గ్రామంలో గిరిజన కులస్తుల ఆరాధ్య దైవమైన లక్ష్మీ దేవర బోనాల జాతర గురువారం వైభవంగా ప్రారంభమైంది. మొదటి రోజు దిష్టి కార్యక్రమాలను పూజారి ఉదయ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గిరిజన కులస్తులైన లక్ష్మీదేవర ఆలయ పెద్దమనిషి ముంజం శంకర్ లక్ష్మీదేవర పూజారి, ముంజం కరుణాకర్ పోతురాజు, ముంజం అంజయ్య సార్లమ్మ, వెంకటేష్ కృష్ణ స్వామి దేవుళ్ళతో పూజలు నిర్వహించారు.

ఉద్యోగులకు అవగాహన..


అవగాహన కల్పిస్తున్న ఆరోగ్య అధికారి డాక్టర్ కె.పద్మ

నవతెలంగాణ-గోదావరిఖని:
వేసవి కాలంలో తీసుకోవాల్సిన ఆరోగ్య సంరక్షణ, వడదెబ్బ నివారణ చర్యలపై సింగరేణి రామగుండం ఏరియా ఆసుపత్రి అడిషనల్ సీఎంవో డాక్టర్ కిరణ్ రాజ్ ఆధ్వర్యంలో ఆర్జీ-1 పరిధిలోని జీడీకే-2వ గనిపై ఉద్యోగులకు అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా ఆరోగ్య అధికారి డాక్టర్ కె.పద్మ ఉద్యోగులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ అల్లావుద్దీన్, సేఫ్టీ ఆఫీసర్ డి.వెంకటేశ్వర్లు, సెక్షన్ ఇన్‌ఛార్జి టి.శంకర్, డబ్ల్యూవో డి.గణేష్, ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ వెంకటయ్య తదితరులున్నారు.

రాజీవ్ యువ వికాస పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇరికి మహేష్

నవతెలంగాణ-యైటింక్లైన్ కాలనీ:
రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాసం పథకానికి అర్హులైన యువతి, యువకులు దరఖాస్తు చేసుకోవాలని పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు యువజన కాంగ్రెస్ ఇరికి మహేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ యువతీ యువకులు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం ఈ పథకం తీసుకు వచ్చిందని జిల్లాలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ యువతి యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



మహిళా రైతులకు కేంద్ర ప్రభుత్వ మద్దతు

వ్యవసాయ యాంత్రీకరణలో కొత్త అధ్యాయం

నవతెలంగాణ-వెల్గటూర్
వ్యవసాయ రంగాన్ని ఆధునికతతో ముందుకు తీసుకెళ్లేందుకు కేంద్ర ప్రభుత్వం సరికొత్త చర్యలు చేపట్టింది. కేంద్ర వ్యవసాయ యాంత్రీకరణ ఉపపథకం (ఎస్ఎంఎఎం) కింద మహిళా రైతులకు భారీ రాయితీతో వ్యవసాయ యంత్ర పరికరాలు అందినుంది. ఇందుకోసం మార్చి 25లోగా లబ్ధిదారులను ఎంపిక చేసి, యంత్రాలను అందజేసే ప్రక్రియను చేపట్టనున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు ప్రకటించారు.

ఎలా దరఖాస్తు చేసుకోవాలి?

ఆసక్తి కలిగిన మహిళా రైతులు సమీపంలోని వ్యవసా యాధికారి లేదా విస్తరణ అధికారిని సంప్రదించాలి. దరఖాస్తు ఫారమ్ మీ-సేవ కేంద్రాల్లో లభిస్తుంది.

దరఖాస్తుతో జతపరచవలసిన పత్రాలు:

పట్టాదార్ పాస్ బుక్
ఆధార్ కార్డు
పాస్‌పోర్టు సైజు ఫోటో

వ్యవసాయ రంగంలో మహిళల భాగస్వామ్యం

వ్యవసాయ రంగంలో మహిళా రైతుల పాత్ర మరింత బలపడేలా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ఈ చర్య రైతాంగాన్ని ఆధునికత వైపు నడిపించనుంది. మోటార్ స్ప్రేయర్లు, ట్రాక్టర్లు, డ్రోన్ల వంటి యంత్రాలు రైతుల కష్టాన్ని తగ్గించడమే కాకుండా, వ్యవసాయ ఉత్పత్తిని పెంచేందుకు తోడ్పడనున్నాయి.
మండల వ్యవసాయ అధికారి సాయికిరణ్ నవతెలంగాణతో మాట్లాడుతూ, "మహిళా రైతులు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకుని, ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలం బించాలి"అనిసూచించారు. కేంద్ర ప్రభుత్వ ప్రోత్సా హంతో మహిళా రైతులు మరింత ఆర్థిక స్వావలంబన సాధించే అవకాశం కలుగుతోంది. పథకాన్ని ఉపయో గించుకుని, ఆధునిక వ్యవసాయ పద్ధతుల ను అవలం భించడం ద్వారా రైతు లు ఎక్కువ లాభా లను పొందవచ్చని తెలిపారు.

మండల స్థాయిలో లభించే పరికరాలు
బ్యాటరీ స్ప్రేయర్స్ - 3
పవర్ స్ప్రేయర్స్ - 3
రోటవేటర్ - 1
కల్టివేటర్/డిస్క్ హ్యారో/ఎం.బి.ప్లవ్-2

డివిజన్ స్థాయిలో లభించే పరికరాలు
సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్-4
బండ్ ఫార్మర్-1
బ్రష్ కట్టర్-1
పవర్ టిల్లర్-1

జిల్లా స్థాయిలో లభించే పరికరాలు:
ట్రాక్టర్-3
పవర్ వీడర్-2
స్ట్రా బేలర్-2
డ్రోన్స్-1



మహిళా రైతులకు ప్రాధాన్యత

ఈ పథకంలో కేవలం మహిళా రైతులే అర్హులు. సన్నచిన్నకారు రైతులకు 40శాతం రాయితీ, ఎస్సీ-ఎస్టీ వర్గాల మహిళా రైతులకు 50శాతం రాయితీ అందించనున్నారు. వ్యవసాయ పనులను సులభతరం చేసే యంత్రాలను మండల, డివిజన్, జిల్లా స్థాయిల్లో అందజేయనున్నారు.

నేటి నుంచే పది పరీక్షలు

- పది పరీక్షలకు పగడ్బందీ ఏర్పాట్లు
- 21 మార్చి నుండి 4 ఏప్రిల్ వరకు పరీక్షలు

నవతెలంగాణ-జగిత్యాల టౌన్
2024- 25 విద్యా సంవత్సరానికి గాను ఎస్-ఎస్‌సీ పబ్లిక్ ఎగ్జామ్స్ నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. పరీక్షల నిర్వహణకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయా శాఖల అధికారులు తీసుకోవాల్సిన చర్యలు, జాగ్రత్తలకు సంబంధించి కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

విద్యార్థుల వివరాలు....

జిల్లాలోని వివిధ రకాల యాజమాన్యాల ఆధ్వర్యంలో 337 పాఠశాలల్లో 5878 మంది బాలురు, 5977 మంది బాలికలు, మొత్తం 11855 మంది రెగ్యులర్ విద్యార్థులు పరీక్షలకు హాజరు కానుండగా, 188 మంది బాలురు, 97 మంది బాలికలు మొత్తం 285 మంది విద్యార్థులు (ఒకసారి అనుత్తీర్ణులైన వారు) పలు సబ్జెక్టులకు సంబంధించి పరీక్షలు హాజరుకానున్నారు. ప్రైవేట్‌గా పరీక్ష రాసే వారికి ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేస్తున్నారు. పరీక్షలు సజావుగా జరిగేందుకు 826 ఇన్విజిలేటర్లు, 67 చీఫ్ సూపరింటెండెంట్లు, 67 డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, 28 మంది కస్టోడియన్లు, నాలుగు ఫ్లయింగ్ స్క్వాడ్స్ బృందాలను నియమించారు. వేసవి నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన కేంద్రాల వద్ద మంచినీటి సౌకర్యం, ఫర్నిచర్, విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నారు. ప్రత్యేకంగా వైద్య సిబ్బంది,ఏఎన్ఎం అందుబాటులో ఉండనున్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్ణీత సమయానికి పిల్లలు కేంద్రానికి చేరుకునేలా ఆర్టీసీ బస్సులు నడుపుతారు. విద్యార్థులు పాఠశాల యాజమాన్యాలతో సంబంధం లేకుండా డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. బీఎస్ఈ. తెలంగాణ. జీవో వీ. ఇన్ లేదా డీజీఈ తెలంగాణ వైబ్సైట్ నుంచి హాల్ టికెట్‌ను డౌన్లోడ్ చేసుకుని ప్రింట్ తీసుకొవచ్చని తెలిపారు. ఫస్ట్ లాంగ్వేజ్ ఉదయం 9:30 నుండి 12:50 వరకు పరీక్ష నిర్వహించనున్నారు. పార్ట్ 1 ఫిజికల్ సైన్స్, పార్ట్ 2 బయాలజికల్ సైన్స్‌లను 2 వేర్వేరు రోజులలో ఉదయం 9:30 నుండి 11 గంటల వరకు పరీక్ష నిర్వహించనున్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ను ఏర్పాటు చేశారు.



అన్ని వర్గాల అభివృద్దే ప్రభుత్వం ధ్యేయం

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

నవతెలంగాణ-మేడిపల్లి
మండలంలోని వల్లంపల్లి గ్రామంలో బీసీ రిజర్వేషన్లు 42 శాతం, ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో అమోదంపై మాజీ సర్పంచ్ వెల్మ సమత నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో కృతజ్ఞత సభను ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా ప్రభుత్వ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు అన్ని వర్గాల అభివృద్ధి ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని బలహీన వర్గాలకు విద్య ఉద్యోగ రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత, ఎస్సీ వర్గీకరణ, రాజీవ్ యువ వికాసం తదితర కార్యక్రమాలు చేపట్టిన ఘనత తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. మేడిపల్లి మండల ప్రజల చిరకాల కోరిక జూనియర్ కళాశాల మంజూరు జరిగిందని అన్నారు. వల్లంపల్లి నుండి దమ్మన్న పేటకు వెళ్లే మార్గం కూడా అతి త్వరలోనే పూర్తిస్థాయిలో సహకారం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, ఏనుగు రమేష్ రెడ్డి, చేపూరి నాగరాజు, వెల్మ నవీన్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ మాదం వినోద్ యాదవ్, వైస్ చైర్మన్ మిట్టపల్లి రాజిరెడ్డి, మాజీ జెడ్పిటిసి కుందారపు జలంధర్, మాజీ ఎంపీపీ మకిలి ఇబ్రాయిల్, మాజీ సర్పంచులు లచ్చనాయక్, అంగడి ఆనంద్ కుమార్, పాల్గొన్నారు.



22న జరిగే ధర్నాను జయప్రదం చేయండి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యం రావు

నవతెలంగాణ-గోదావరిఖని:
పెరుగుతున్న నిత్యావసర సరుకుల, వస్తువుల ధరలకు అనుగుణంగా కనీస వేతనం నెలకు 26వేల రూపాయలు నిర్ణయించాలని డిమాండ్ చేస్తూ ఆల్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో ఈ నెల 22న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద భారీధర్నా నిర్వహించనున్న ధర్నాను విజయ వంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యం రావు తెలిపారు. సీఐటీయూ అనుబంధ రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ కమిటీ సమావేశం ఎన్టీపీసీ సీఐటీయూ ఆఫీసులో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 73 షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్లలో కనీస వేతనాల డ్రాఫ్ట్ జివోలను 2024 జనవరి 29న విడుదల చేసిందని, వేతనాలు నిర్ణయం ఆశాస్త్రీయంగా చేసిందని, ఉన్న కరువు భత్యం (విడిఏ)ను ప్రస్తుతం పొందుతున్న బేసిక్ వేతనంలో కలిపారే తప్ప కొత్త డ్రాఫ్ జిఓలలో ఒక్క పైసా పెంచలేదని అన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన డ్రాఫ్ట్ జివోలను సవరించాలని, కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలుగా నిర్ణయించి అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఐదు సంవత్సరాలకు ఒకసారి సవరించాల్సిన జివోల కాల వ్యవధి ముగిసి 12 నుంచి 18 సంవత్సరాల కాలం గడిచినా సవరించలేదని అన్నారు. దీంతో రాష్ట్రంలో కోటి 20 లక్షల మంది కార్మికులు, పెద్దపల్లి జిల్లాలోని సింగరేణి, ఎన్టీపీసీ, రైస్ మిల్, రైల్వే, ఆర్ఎఫ్‌సిఎల్, బసంత నగర్ తదితర రంగాల్లో పనిచేస్తున్న వేలాది మంది కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగు తుందని అన్నారు. చివరి సారిగా బిఆర్ఎస్ ప్రభుత్వం 2021లో ఐదు రంగాలకు రూ.18,019లుగా సవరించి 5 జిఓలను విడుదల చేసి గెజిట్లో ముద్రించకుండా తొక్కిపెట్టి అమలు చేయలేదని అన్నారు. దీనిపై హైకోర్టులో పిల్ వేయగా గత ప్రభుత్వం ఇచ్చిన ఐదు జీవోలను నోటిఫికేషన్ వారాల్లో అమలు చేయాలని ఆదేశించిందని, అయినా కూడా నేటి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నదని అన్నారు. ఈ సమావేశంలో యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గీట్ల లక్ష్మారెడ్డి, నాంసాని శంకర్, నాయకులు ఎం.రామాచారి, కె.పురుషోత్తం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యం రావు

నియోజకవర్గ హరితసేన ఇన్‌చార్జీగా సింగారపు మల్లిక్ తేజ

నవతెలంగాణ-ధర్మపురి
ధర్మపురి మండల కేంద్రంలోని శ్రీ వాసవి ఫంక్షన్ హాల్‌లో మాజీ రాజ్యసభ సభ్యులు గ్రీన్ చాలెంజర్ జోగినపల్లి సంతోష్ కుమార్, హరితసేనలో భాగంగా హరితసేన రాష్ట్ర ఇంచార్జ్ గర్రెపల్లి సతీష్, ప్రొఫెసర్ శ్రీనివాస్ ధర్మపురి నియోజకవర్గ ఇంచార్జ్‌గా సింగారపు మల్లిక్ తేజను నియమించారు. అదే విధంగా నియోజకవర్గంలోని అన్ని మండల ఇన్‌చార్జీలను కూడా నియమించారు. హరితసేనలో భాగంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటే కార్యక్రమం లో పాల్గొని, మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత కూడా చేపట్టాలని కోరారు. అవకాశం కల్పించిన జోగినపల్లి సంతోష్ కుమార్‌కు ధర్మపురి నియోజకవర్గ హరితసేన తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హరితసేన మండల ఇంచార్జ్‌లు గోవిందుల జలపతి, దశర్తి పూర్ణచందర్, గొల్ల మల్లేష్, అజిత్ పాల్గొన్నారు.

నేటి నుంచి పదో తరగతి పరీక్షలు

నవతెలంగాణ-రాయికల్:
మండలంలో 12 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు,01 మోడల్ స్కూల్, 01 కేజీబీవీ,01 మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే పాఠశాలతో పాటుగా 07 ప్రైవేటు ఉన్నత పాఠశాలలు ఉండగా నేటి నుంచి ఏప్రిల్ రెండో తేది వరకు జరగనున్న పదో తరగతి వార్షిక పరీక్షలకు ఆయా పాఠశాలల నుండి 735 మంది విద్యార్థులు హాజరుకానున్నారు.మండల వ్యాప్తంగా నాలుగు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మండల విద్యాధికారి ఎస్.రాఘవులు తెలిపారు.అల్లీపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 179 మంది విద్యార్థులు, భూపతిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 112 మంది విద్యార్థులు,పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర) లో 204 మంది విద్యార్థులు, ప్రగతి ఉన్నత పాఠశాలలో 240 మంది విద్యార్థులు పరీక్షలు రాసేందుకు సెంటర్లను ఏర్పాటు చేయగా ఒక్కో సెంటర్లో ఒక చీఫ్ సూపరింటెండెంట్,ఒక డిపార్ట్మెంట్ ఆఫీసర్ పర్యవేక్షణలో పరీక్షలను పగడ్బందీగా నిర్వహించనున్నట్లు ఎంఈవో తెలిపారు.



చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-జగిత్యాల టౌన్
జగిత్యాల పట్టణ మంచినీళ్ల బావి వద్ద చత్రపతి శివాజీ యువసేన, గోగికార్ రాజు, మహేందర్ ఆధ్వర్యంలో గోగికార్ రాములు, గుడికే శంకర్‌ల జ్ఞాపకార్థం ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్‌లు గిరి నాగభూషణం, ఆడువాల లక్ష్మణ్, గోలి శ్రీనివాస్, నాయకులు సీపెల్లి రవీందర్, మాజీ కౌన్సిలర్‌లు పంబాల రామ్ కుమార్, పద్మావతి పవన్, గోగికార్ సుధాకర్, చేట్పల్లి సుధాకర్, జగిత్యాల పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే చదువుపై శ్రద్ధ

జిల్లా విద్యాధికారి రాము

నవతెలంగాణ-జగిత్యాల టౌన్
వరల్డ్ ఓరల్ హెల్త్‌డే సందర్భంగా ఇండియా డెంటల్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఓల్డ్ హై (ప్రభుత్వ) స్కూల్ లో నిర్వహించిన ఉచిత దంత వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాధికారి రాము హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే చదువుపై శ్రద్ధ చూపుతారని, తినే ఆహారాన్ని బట్టి ఆరోగ్యం ఆధారపడి ఉంటుంది కనుక తీసుకునే ఆహారము ఆరోగ్యమైన ఆహారం తీసుకోవాలని ఆరోగ్యాన్ని బాగా కాపాడుకోవాలని సూచించారు, తీపి పదార్థాలు చల్లని పదార్థాలు జంక్ ఫుడ్స్ బేకరీ ఫుడ్స్ తీసుకుంటే దంతాలు పాడైతాయని అదేవిధంగా విద్యార్థులు దంతాలు శుభ్రంగా ఉంచుకోవాలంటే రోజు రెండుసార్లు ఉదయం, రాత్రికి తిన్న తర్వాత బ్రష్ చేయాలని విద్యాధికారి అన్నారు. ఈ కార్యక్రమంలో ఐడిఏ జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రామకృష్ణారావు, లక్ష్మీనారాయణ, కోశాధికారి శ్రీనివాస్, రాష్ట్ర ప్రతినిధి శైలేందర్ రెడ్డి, కళ్యాణ్, ప్రణీత్ సృజన, సోమేశ్వర్, మమతారెడ్డి, పాల్గొన్నారు.



పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-జగిత్యాల టౌన్
జగిత్యాల రూరల్ మండలం జగిత్యాల చల్గల్ మార్కెట్ యార్డులో 1 కోటి 70 లక్షలతో నిర్మిస్తున్న ఫ్లాట్ ఫారంను పనులను జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గురువారం పరిశీలించారు. పనులను నాణ్యతగా జరిగేలా చూడాలని, మామిడి మార్కెట్ సీజన్ వస్తున్న సందర్భంగా మార్కెట్‌లో రైతులకు, వ్యాపారులకు ఇబ్బంది రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు దామోదర్ రావు, రాధ రవీందర్ రెడ్డి, నాయకులు ఎల్లారెడ్డి, సురేందర్ రావు, బాలా ముకుందం, మహేశ్వర్ రావు,గిరి నాగభూషణం, అడువాల లక్ష్మణ్, పాల్గొన్నారు.



ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-జగిత్యాల టౌన్
జగిత్యాల పట్టణ వాణినగర్ కు చెందిన యూత్ నాయకులు పుట్ట దినేష్ అనారోగ్యంతో మరణించగా ఆయన కుటుంబ సభ్యులను జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పరామర్శించారు. వీరి వెంట నాయకులు చందా పృథ్వీ, గుర్రం రాము, కోటేశ్వర రావు, యంఏ ఆరీఫ్, రాకేష్, క్రాంతి తదితరులు ఉన్నారు.



పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి...

నవతెలంగాణ-ధర్మపురి
2024-25 విద్యా సంవత్సరానికిగాను మండలంలోని పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాధికారిణి సంధ్యసభట్ల సీతాలక్ష్మి తెలిపారు. మండలంలో నాలుగు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రం లో 139 మంది విద్యార్థులకు గాను 9 మంది ఇన్విజిలేటర్లు, జెడ్పిహెచ్ఎస్ బాలికల ధర్మపురి పాఠశాల పరీక్షా కేంద్రంలో 170 మంది విద్యార్థులకు గాను 11 మంది ఇన్విజిలేటర్లు, ఏసీఈ పాఠశాల పరీక్షా కేంద్రంలో 122 మంది విద్యార్థులకు గాను 9 మంది ఇన్విజిలేటర్లు టిజిఎంఎస్ మగ్గిడి పాఠశాల పరీక్షా కేంద్రం లో 216 మంది విద్యార్థులకు 13 మంది ఇన్విజిరేటర్లు ప్రతి పరీక్షా కేంద్రానికి సీఎస్‌డీవో నియమించామని అన్నారు.

నవతెలంగాణ

రాజన్న సిరిసిల్ల

శుక్రవారం | మార్చి 21, 2025 | www.navatelangana.com

పంట పొలానికి రోజుకు 15ట్యాంకర్ల నీరు

ఎండిన 2బోరు బావులు, 2వ్యవసాయ బావులు



పొలానికి ట్యాంకర్ ద్వారా నీరందిస్తున్న రైతు లచ్చిరెడ్డి

నవతెలంగాణ - తంగళ్ళపల్లి :

మండలంలోని బస్వాపూర్ గ్రామానికి చెందిన రైతు పూర్మాని లచ్చిరెడ్డి తన మూడు ఎకరాల 30గుంటల వ్యవసాయ భూమిలో వరి పంట వేశాడు. అయితే, గత కొద్దిరోజులుగా పొలంలోని రెండు బోర్లు, రెండు వ్యవసాయ బావులు ఎండిపోవడంతో 30 గుంటల పంట ఎండిపోయింది. మిగిలిన పంటనైనా కాపాడుకునేందుకు లచ్చిరెడ్డి తన వ్యవసాయ పొలానికి మరోచోట వేసిన బోరుబావి నుంచి నిత్యం తనకున్న వాటర్ ట్యాంకర్ ద్వారా ఉదయం నుంచి సాయంత్రం వరకు 15 ట్రిప్పుల నీటిని పొలానికి అందిస్తున్నాడు. ఇతరుల వద్ద నీటిని కొనుగోలు చేస్తే ఒక్కో ట్యాంకర్‌కు రూ. 200 నుంచి రూ. 300 వరకు ఖర్చు చేయాల్సి వస్తుందని లచ్చిరెడ్డి తెలిపారు.

వీర్నపల్లి విద్యార్థి యువజనోత్సవాలు

నవతెలంగాణ - వీర్నపల్లి :

మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థి యువజనోత్సవాలు (భగత్ సింగ్ ప్రీమియర్ లీగ్) భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవ్ 95వ వర్ధంతి సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ మార్చి 21 నుంచి 23 వరకు వీర్నపల్లిలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న స్థలంలో నిర్వహించబడుతుందని ఆర్గనైజర్లు మల్లారపు అరుణ్ కుమార్, మల్లారపు ప్రశాంత్, జాలపల్లి మనోజ్ కుమార్, మల్లారపు దినకర్ తెలిపారు.



క్రికెట్ లీగ్ పోస్టర్ ఫోటో

భవన నిర్మాణ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ - వీర్నపల్లి: వీర్నపల్లి మండలం బంజర గ్రామంలో సీఐటీయూ కార్యదర్శి ఎల్లారెడ్డి, మాజీ అధ్యక్షుడు ఎడపల్లి రాజులయ్య ఆధ్వర్యంలో నూతన భవన నిర్మాణ కార్మిక సంఘాన్ని ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షుడిగా పర్లపల్లి చిన్న రాజు, ఉపాధ్యక్షుడిగా పర్లపల్లి మల్లయ్య, కోశాధికారిగా ఆత్మకూరు శంకర్, ప్రధాన కార్యదర్శులుగా తుడుము ఏల్లం, పర్లపల్లి పెద్దరాజు, సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ, భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యుడు మల్లారపు అరుణ్ కుమార్, సీఐటీయూ అసిస్టెంట్ సెక్రటరీ రాజా శేఖర్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుంటుకు నరేందర్, వీర్నపల్లి మండల కమిటీ అధ్యక్షుడు భూక్య వెంకట్, మాజీ అధ్యక్షుడు దేవయ్య, కార్మికులు పాల్గొన్నారు.

బీసీ సంఘం కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ - వీర్నపల్లి: మండలంలోని రంగంపేట గ్రామంలో జాతీయ బీసీ సంఘం గ్రామ నూతన కార్యవర్గాన్ని మండల అధ్యక్షుడు మల్లేశం ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా రాయిని విష్ణు, ఉపాధ్యక్షులుగా నక్క సుమన్, బొజ్జ భాను, ప్రధాన కార్యదర్శిగా పంబాల విద్యాసాగర్, కోశాధికారిగా పొన్నం రాకేష్, కార్యదర్శిగా సత్యం, రాయిని అజయ్, జడ్డర్ల సుధీర్, గామా బాలకిషన్, కార్యవర్గ సభ్యులుగా రాయినీ కృష్ణ, పంబాల వంశీ, నక్క సతీష్, సుతారి రాజేందర్‌ను నియమిస్తూ నియామక పత్రం అందజేశారు.

సిరిసిల్లకు ఏదీ ఇంటిగ్రేటెడ్ స్కూల్?

- ప్రజల ఆశలు వమ్ము చేసిన బడ్జెట్
- ఆరు గ్యారంటీలు గాలికి వదిలేశారు



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు

నవతెలంగాణ - తంగళ్ళపల్లి

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజల ఆశలను వమ్ము చేసిందని, ఆరు గ్యారంటీలను గాలికి వదిలేసిందని తంగళ్ళపల్లి మండలం బీఆర్ఎస్ అధ్యక్షుడు గజాభింకర్ రాజన్న విమర్శించారు. తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతు భరోసాను తగ్గించి, రైతు బీమా ఊసే లేదని, సిరిసిల్లకు ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేయలేదని ఆరోపించారు. మాజీ ఎంపీపీ పడిగెల మానస మాట్లాడుతూ, మహిళలకు బడ్జెట్‌లో తీవ్ర నిరాశ కలిగించిందని, మహాలక్ష్మి పథకానికి నిధులు మంజూరు చేయలేదని, పింఛన్లు పెంచలేదని, తులం బంగారం లేదని, మహిళలకు రూ.2500 భృతి ఉత్తదేనని నిరూపించారని విమర్శించారు. ఈ సమావేశంలో ఫ్యాక్స్ వైస్ చైర్మన్ వెంకట రమణారెడ్డి, పడిగెల రాజు, మాజీ జడ్పీటీసీ కోడి అంతయ్య, బండి జగన్, ఫ్యాక్స్ మాజీ చైర్మన్ ఉమ్మారెడ్డి సత్యనారాయణ రెడ్డి, కోడం సంధ్యారాణి, అబ్బాడీ అనిల్ కుమార్ రెడ్డి, నవీన్ రెడ్డి, గుండు ప్రేమ్ కుమార్, అవధూత మహేందర్, కృష్ణ, మిట్టపల్లి జవహర్ రెడ్డి, శ్రీకాంత్, కుర్మా రాజయ్య, మళ్ళారపు నరేష్, అమర్ రావు, అనిల్, క్యారం జగత్, దేవయ్య, వెంకట రంగం, బానూమూర్తి పాల్గొన్నారు.

మగ్గం శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

నాబార్డు డీడీఎం దిలీప్ చంద్ర

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : మగ్గం శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని నాబార్డు డీడీఎం దిలీప్ చంద్ర అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో గురువారం నాబార్డు సహకారంతో స్పందన సేవా సొసైటీ ఆధ్వర్యంలో మగ్గం వర్క్ నేర్చుకునే మహిళలకు రెండు రోజుల రిఫ్రెష్మెంట్ ట్రైనింగ్ ప్రారంభించారు. డీడీఎం దిలీప్ చంద్ర మాట్లాడుతూ ఈ ట్రైనింగ్‌ను మహిళందరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మగ్గం మహిళల యూనిట్లను పరిశీలించి డీడీఎం సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాబార్డు అధికారులు స్పందన, శోభారెడ్డి, శిక్షణ ఇచ్చేవారు భవాని, రేఖ, ఐకెపి ఏపిఎం, కేడిసిసి బ్యాంకు మేనేజర్, ఓవర్సీస్ బ్యాంక్ మేనేజర్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్, మండల ఐకెపిసిలు, వివోఏలు, మహిళలు పాల్గొన్నారు.

సపాయి కార్మికుల జీతాలు విడుదల చేయాలి

ముస్తాబాద్‌లో నిరసన



నిరసన తెలుపుతున్న గ్రామపంచాయతీ కార్మికులు

నవతెలంగాణ - ముస్తాబాద్ : గ్రామ పంచాయతీ సపాయి కార్మికుల జీతాలు వెంటనే విడుదల చేయాలని మండలంలోని వివిధ గ్రామాల కార్మికులు ముస్తాబాద్‌లోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. గత నాలుగు నెలలుగా జీతాలు చెల్లించకపోవడంతో కుటుంబ పోషణ కష్టంగా మారిందని, దుకాణాల్లో అప్పులు పెరిగిపోయాయని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయం 5 గంటల నుంచి రాత్రి వరకు పనిచేస్తున్న తమకు జీతాలు ఇవ్వకపోవడం అన్యాయమని, ప్రభుత్వం వెంటనే స్పందించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సపాయి కార్మికుల మండల అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బాబు, కార్మికులు రాములు, లక్ష్మణ్, పోచరాములు, బాలెశ్వ, రమేష్, మల్లేష్, జల్ల లక్ష్మణ్ పాల్గొన్నారు.

గత పాలకుల వైఫల్యంతోనే నీటి కరువు



మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ - వీర్నపల్లి : పంటలు ఎండిపోవడానికి నీటి కరువు కారణం గత పాలకుల వైఫల్యమేనని ఏఎంసీ చైర్మన్ రాములు నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్ అన్నారు. వీర్నపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాములు నాయక్, శ్రీనివాస్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ తెచ్చిన కరువు కాదని, బీఆర్ఎస్ పార్టీ తెచ్చిన కరువని అన్నారు. గత 10 ఏళ్ల అధికారంలో ఉండి 9 ప్యాకేజీ పనులు ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. ఈ ప్రాంత ప్రజలపై వారికి ప్రేమ లేదని ఆరోపించారు. రైతులు అధైర్యపడవద్దని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని, త్వరలోనే 9 ప్యాకేజీ పనులపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పనులు పూర్తి చేసి సాగునీరు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ లక్ష్మణ్, డైరెక్టర్లు భూక్య మధన్ లాల్, నక్క శ్రీనివాస్, యూత్ మండల అధ్యక్షుడు తిరుపతి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రవీందర్, సేవ సదన్ మండల అధ్యక్షుడు బాబు, మండల నాయకులు సంతోష్ నాయక్, దినకర్ పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం

నవతెలంగాణ - వీర్నపల్లి: మండలంలో పదో తరగతి పరీక్షలు నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేశామని చీఫ్ సూపరింటెండెంట్ మదుమాలతి తెలిపారు. ఉన్నత పాఠశాలలో 244 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తారని, పరీక్షలు రాసేందుకు సర్వం సిద్ధం చేశామని అన్నారు. 12 మంది ఇన్విజిలేటర్లు విధులు నిర్వర్తిస్తారని, పరీక్ష కేంద్రం పరిసర ప్రాంతంలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని, జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని తెలిపారు. డిపార్ట్‌మెంటల్ చీఫ్‌లుగా చంద్రశేఖర్‌ను నియమించారని తెలిపారు.

ట్యాంక్ బండ్‌పై ఠాను నాయక్ విగ్రహం ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ - సిరిసిల్ల టౌన్: తెలంగాణ రైతాంగ పోరాట యోధుడు ఠాను నాయక్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేయాలని లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర ఇన్‌ఛార్జ్ నరేష్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద లంబాడీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో కామ్రేడ్ ఠాను నాయక్ 75వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నరేష్ నాయక్ మాట్లాడుతూ, తెలంగాణ రైతాంగ పోరాట యోధుడు, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాటం చేసిన యోధుడు ఠాను నాయక్ అని కొనియాడారు. రైతాంగ పోరాటంలో బ్రిటిష్, దేశ్‌ముఖ్‌లతో పోరాడి ప్రాణాలు అర్పించారని అన్నారు. ఠాను నాయక్ చేసిన పోరాటాలకు గుర్తుగా ఆయన విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు రాజేష్ నాయక్, జిల్లా నాయకులు నరహరి నాయక్, తిరుపతి, సాగర్, వెంకటేష్, శేఖర్ పాల్గొన్నారు.

తాగునీటి సమస్య ఉంటే ఫిర్యాదు చేయండి

నవతెలంగాణ - వీర్నపల్లి:

వీర్నపల్లి మండల పరిషత్ కార్యాలయంలో గురువారం విలేకరులతో ఎంపీడీవో వాజిద్ మాట్లాడుతూ, తాగునీటి సమస్య గ్రామాల్లో, కాలనీల్లో, తండాల్లో నీటి కొరత ఏర్పడితే ఎంపీడీవో ఆఫీసులో ఫిర్యాదు సెంటర్ ఏర్పాటు చేశామని అన్నారు. జూనియర్ అసిస్టెంట్ రామచంద్రం సెల్ ఫోన్ నంబర్ 9676060552కు ఫిర్యాదు చేయాలని ఒక ప్రకటనలో తెలిపారు.

'పది' పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

- ప్రశాంత వాతావరణంలో పరీక్షల నిర్వహణ
- పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాల నిఘా
- నవతెలలంగాణతో రాజన్న సిరిసిల్ల డీఈవో జనార్ధన్ రావు



స్పెషల్ ఇంటర్వ్యూ

రాజన్న సిరిసిల్ల జిల్లాలో పదో తరగతి పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా విద్యాధికారి సిహెచ్.వి.ఎస్ జనార్ధన్ రావు తెలిపారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచనలు, సలహాల మేరకు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, ఒత్తిడికి గురి కాకుండా అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా చర్యలు చేపట్టామని 'నవ తెలంగాణ'తో ఆయన చెప్పారు. డీఈవో మాటల్లో మరిన్ని వివరాలు:

- నవతెలంగాణ, సిరిసిల్ల

నవతెలంగాణ - సిరిసిల్ల :

"పదో తరగతి పరీక్షల విషయంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఇప్పటికే పలు దఫాలుగా పిల్లల ప్రగతి, తీసుకుంటున్న చర్యలపై సమీక్ష నిర్వహించారు. సిఎస్, డివో, కస్టోడియన్ అధికారులకు శిక్షణ ఇచ్చారు. ఇన్విజిలేటర్లకు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. నేడు పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్ష జరుగుతుంది. జిల్లాలో 35 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశాం. ప్రతి కేంద్రానికి ఒక పర్యవేక్షణ అధికారి, ఒక శాఖా అధికారి, సిట్టింగ్ స్క్వాడ్ నియమించాం. 7 సి సెంటర్లకు ప్రత్యేకంగా కస్టోడియన్‌ను ఏర్పాటు చేశాం. ప్రశ్నపత్రాలను సమీపంలోని పోలీస్ స్టేషన్లో భద్రపరిచాము. జవాబు పత్రాలను భద్రత మధ్య తపాల కార్యాలయానికి చేరవేస్తాం. డిప్యూటీ తాసిల్దార్, ఎస్సై, విద్యాశాఖ అధికారి ఒక ఫ్లయింగ్ స్క్వాడ్ బృందంలో ఉంటారు. మొత్తం 384 మంది ఇన్విజిలేటర్లు విధులు నిర్వహిస్తారు" అని డీఈఓ వివరించారు.

పరీక్షా కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు..

"జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అన్ని శాఖల సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది. పరీక్షా కేంద్రం ఆవరణలో 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, తాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు తదితర మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయి. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకున్నాం. అత్యవసర పరిస్థితుల కోసం వైద్య సిబ్బందిని కూడా అందుబాటులో ఉంచాం. విద్యార్థులకు తాగునీటి సౌకర్యం, లైటింగ్, ఫ్యాన్లు వంటి మౌలిక వసతులు కల్పించాం."

సీసీ కెమెరాల నిఘా..

"ప్రశ్న పత్రాలు తెరవడం, జవాబు పత్రాలు భద్రపరచడం వంటివి సీసీ కెమెరాల నిఘాలో చేపడుతున్నాం. ఇప్పటికే వాటిని అందుబాటులోకి తీసుకొచ్చాం. పరీక్షా కేంద్రంలోకి ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదు. సంబంధిత సిఎస్ హాజరైన వారి వివరాలు, ఇతర సమాచారం చేరవేసేందుకు పరీక్షా కేంద్రం గేటు బయట ఉండే పోలీసు భద్రత సిబ్బంది ఫోన్ ద్వారా సంప్రదించేలా చర్యలు తీసుకుంటున్నాం. మాస్ కాపీయింగ్ జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశాం. పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశాం. ప్రతి గదిలోనూ ఇన్విజిలేటర్లు నిరంతరం పర్యవేక్షిస్తారు."

విద్యార్థులకు సూచనలు

"ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్ష రాయాలి. పరీక్షలు పూర్తయ్యే వరకు పిల్లలు సెల్‌ఫోన్లకు దూరంగా ఉండేలా తల్లిదండ్రులు చూడాలి. వేకువజామునే నిద్రలేపాలి. చూచి రాతకు పాల్పడితే కేసులు నమోదు చేస్తాం. సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులను తల్లిదండ్రులు, విద్యార్థులు నమ్మవద్దు. పరీక్షా సమయానికి ముందే కేంద్రానికి చేరుకోవాలి. హాల్ టికెట్, అవసరమైన స్టేషనరీ వెంట తెచ్చుకోవాలి. ప్రశ్నపత్రం చదివి జవాబులు రాయాలి. సమయపాలన పాటించాలి. ప్రశాంతంగా పరీక్షలు రాయడానికి విద్యార్థులకు అనుకూలమైన వాతావరణం కల్పించాం. విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలి."

జిల్లాలో పరీక్షల వివరాలు

"జిల్లాలో పదో తరగతి విద్యార్థులు 6,768 మంది ఉండగా, 35 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశాం. 35 సిట్టింగ్ స్క్వాడ్లు, 35 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 35 మంది డిపార్ట్‌మెంట్ అధికారులు, 384 మంది ఇన్విజిలేటర్లు విధుల్లో ఉంటారు. పరీక్షలు సజావుగా జరిగేందుకు అన్ని శాఖల అధికారులు సహకరించాలి. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. జిరాక్స్ సెంటర్లు మూసివేయబడతాయి. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు భద్రత ఉంటుంది." అని డీఈఓ తెలిపారు.

ఆత్మవిశ్వాసంతో పరీక్ష రాయండి..

"విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలి. తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సహించాలి. ఎలాంటి అనుమానాలున్నా ఉపాధ్యాయులను సంప్రదించాలి. విద్యార్థులు పరీక్షల సమయంలో ప్రశాంతంగా ఉండాలి. తల్లిదండ్రులు పిల్లలకు ధైర్యం చెప్పాలి." అని డీఈఓ సూచించారు.

నేతన్నల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం

- సీఐటీయూ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కోడం రమణ
- చేనేత రంగానికి రూ.2 వేల కోట్లు కేటాయించాలి



నిరసన చేస్తున్న నాయకులు

నవతెలంగాణ - సిరిసిల్ల టౌన్

రాష్ట్ర ప్రభుత్వం చేనేత రంగం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కోడం రమణ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో చేనేత, పవర్లూమ్ రంగానికి తక్కువ బడ్జెట్ కేటాయించడాన్ని నిరసిస్తూ గురువారం స్థానిక నేతన్న చౌక్ వద్ద పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ, రాష్ట్రంలో వ్యవసాయ రంగం తర్వాత అత్యధిక ఉపాధినిచ్చే చేనేత, పవర్లూమ్ రంగానికి ప్రభుత్వం కేవలం రూ. 371 కోట్లు కేటాయించడం బాధాకరమన్నారు. గత 15 నెలలుగా చేనేత, పవర్లూమ్ రంగాలలో నెలకొన్న సంక్షోభం వల్ల ఉపాధి లేక దాదాపు 30 మంది నేతన్నలు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీఐటీయూ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టగా, ప్రభుత్వం స్పందించి చేనేత రంగాల అభివృద్ధికి అనేక హామీలు ఇచ్చిందని, వాటిని అమలు చేయాలంటే దాదాపు రూ. 2 వేల కోట్లు కేటాయించాల్సిన అవసరం ఉందని రమణ అన్నారు. ఇదే విషయంపై ఇదివరకే ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్కకు వినతి పత్రం అందించగా, సానుకూలంగా స్పందించారని తెలిపారు. కానీ ప్రభుత్వం బడ్జెట్‌లో తక్కువ నిధులు కేటాయించి అన్యాయం చేసిందని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి బడ్జెట్‌ను సవరించి చేనేత, పవర్లూమ్ రంగాలకు రూ. 2 వేల కోట్లు కేటాయించాలని, లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా నేతన్నలతో కలిసి పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు అన్నల్దాస్ గణేష్, పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ పట్టణ అధ్యక్షులు నక్క దేవదాస్, వార్పిన్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సిరిమల్ల సత్యం, వైపని వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కుమ్మరి కుంట కిషన్, పవర్లూమ్ అనుబంధ రంగాల నాయకులు జిందం కమలాకర్, సబ్బని చంద్రకాంత్, బూట్ల వెంకటేశ్వర్లు, గడ్డం రాజశేఖర్, బింగి సంపత్, చింతకింది సుదన్, అడిచర్ల రాజు, సందుపట్ల పోచమల్లు, ప్రభాకర్, దత్తు పాల్గొన్నారు.

యాసంగి ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు

అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్



సమీక్షలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

నవతెలంగాణ - సిరిసిల్ల: జిల్లాలో యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తెలిపారు. కలెక్టరేట్‌లో గురువారం ధాన్యం కొనుగోలు ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో 2.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని అంచనా వేసి, అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. టోకెన్ విధానంలో ధాన్యం కొనుగోలు చేయాలని, ఐకేపీ కేంద్రాలను పెంచాలని, వర్షాల దృష్ట్యా టార్పాలిన్ కవర్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. వేయింగ్ యంత్రాలు, తేమ యంత్రాలను తనిఖీ చేయాలని, కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, ధాన్యం నాణ్యతను పరిశీలించాలని, రైస్ మిల్లుల వద్ద కోతలు లేకుండా చూడాలని స్పష్టం చేశారు. తాగునీరు, విద్యుత్, శిక్షణ వంటి సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ సమీక్షలో డీఎం సివిల్ సప్లై అధికారి రజిత, డీసీఎస్ఓ వసంత లక్ష్మి, జిల్లా రవాణా అధికారి లక్ష్మణ్, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రయివేట్‌కు అప్పగించవద్దు



విద్యాధికారికి వినతిపత్రం ఇస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

మధ్యాహ్న భోజన కార్మికుల ఆవేదన

నవతెలంగాణ - చందుర్తి: మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రయివేట్ సంస్థకు అప్పగించవద్దని మధ్యాహ్న భోజన వంట కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం కార్మికులు విద్యాధికారి వినయ్ కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 23 సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలల్లో చాలీచాలని వేతనాలతో పని చేస్తున్నామని, మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేట్ పరం చేయడం తమ బతుకులను ఛిద్రం చేయడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల కార్మికులు పాల్గొన్నారు. వారికి మద్దతుగా జిల్లా ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు ప్రభుత్వం కృషి

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ప్రభుత్వ విప్

నవతెలంగాణ - వేములవాడ: మహిళలు ఆర్థికంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. మండల పరిషత్‌లో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రూరల్, అర్బన్ మండలాలకు కలిపి 49 మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రజా ఆరోగ్యానికి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని, రాజన్న ఆలయ అభివృద్ధికి బడ్జెట్‌లో రూ.50కోట్లు కేటాయించామని తెలిపారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, గల్ఫ్‌లో మరణించిన వారికి ఎక్స్‌గ్రేషియా వంటి పథకాలను గుర్తు చేశారు. మహిళా పారిశ్రామికవేత్తలకు రైస్ మిల్లులు ఏర్పాటు చేసే అవకాశం కల్పిస్తామని చెప్పారు. ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ల పెంపు వంటి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నామని, కుల గణనలో బీఆర్ఎస్ నాయకులు సహకరించలేదని విమర్శించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం కోసం పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, ఎంపీడీవో, మార్కెట్ కమిటీ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

బీడీ కార్మికులకు పెన్షన్ ఇవ్వాలి



కార్యదర్శికి వినతిపత్రం అందజేస్తున్న బీడీ కార్మికులు

నవతెలంగాణ - బోయినిపల్లి: మండలంలోని విలాసాగర్ గ్రామ కార్యదర్శికి గురువారం మహిళా బీడీ కార్మికులు సీపీఐ(ఎం) పార్టీ మండల కన్వీనర్ గురజాల శ్రీధర్‌తో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గురజాల శ్రీధర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో మహిళా బీడీ కార్మికులకు రూ. 4 వేల పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చి, ఇప్పటి వరకు అమలు చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా బీడీ కార్మికులకు రూ. 4 వేల పెన్షన్ అందించాలని కోరారు. అనంతరం గ్రామ కార్యదర్శికి మహిళా బీడీ కార్మికులతో కలిసి వినతి పత్రం అందజేసి, ప్రభుత్వానికి తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్, కార్యదర్శి శ్రీనివాస్, మహిళా బీడీ కార్మికులు మేకల పద్మ, సంకుర్తి శశిరేఖ, సంభ మమత, మేకల మమత, గుల్ల గంగ, జమున పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయానికి బారులు తీరిన యువత



2.SRINIVAS JONGONI, S/o. AILAIAH, aged about 51 years, Occ: Asst. Prof Mech Depot Neil Gogte Institute Of Techno Uppal, R/o. QNO.B1-354, NFC NAGAR, GHATKESAR,MEDCHAL, HYDERABAD, TELANGANA.
3.SANTHOSH KUMAR SANA, S/o. RAJENDER, aged about 50 years, Occ: Line Inspector A.E / O.P / Town-4 Karimnagar, R/o. HNO.9-1-251/22, BHAGATH NAGAR, KARIMNAGAR, KARIMNAGAR, TELANGANA.
4. YAQOOB MAHAMMED, S/o. KHAJA MIYYA, aged about 54 years, Occ: Record Clerk Lic Branch-1 Karimnagar, R/o. HNO. 8-2-103/1, KATTARAMPOOR, KARIMNAGAR, KARIMNAGAR, TELANGANA. ....Opponents
Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 10-04-2025 for your appearance On that day you have to appear in person at 11.00 A.M . Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.
DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
ARB. No. 493 OF 2020
Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED., Represented by its Divisional Legal Officer, VIDYANAGAR, Branch, V Ramesh S/o Kanakaiah Aged about 33 Years, R/o. Karimangar. ...Disputant
VERSUS
GANDHAM SRINIVAS & Others
1.GANDHAM SRINIVAS S/o. Laxmaiah Age: 50years, Occ: Sampling Mazdoor, GDK-OC-I, RGMIII, Ramagundam, R/o. Q.no. ST2-1527, Centinary Colony, Ramagiri, Peddapally, Karimnagar.
4. DONGARI SAMMAIAH S/o. Odelu Age: 36years, Occ: Coal Filler, KTK-1 Inc. RGM-III, BHP, Bhoopalpally Area, R/o. Q.no. ST2-1404, Centinary Colony, Ramagiri, Peddapally, Dist: Karimnagar.
5. NETHI NARSAIAH S/o. Sailu Age: 49years, Occ: EP Operator, GDK-OC-II, Ramagundam-III, R/o. Q.no. ST2-848, Kamanpur, Peddapally, Dist: Karimnagar. ....Opponents
Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 10-04-2025 for your appearance On that day you have to appear in person at 11.00 A.M . Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.
DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
ARB. No. 415 OF 2021
Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED., Represented by its Divisional Legal Officer, Karimnagar-8 Collectorate, Branch, V Ramesh S/o Kanakaiah Aged about 33 Years, R/o. Karimangar. ...Disputant
VERSUS
DOODA VARUN REDDY & Others
1. DOODA VARUN REDDY S/o. RATNAKAR REDDY Age: 31years, Occ: Finance And Trading And Business, R/o. H.no. 1, Green Homes, Chinthakunta, Karimnagar.
2. VENKATESHWAR ARRA S/o. MUTHANNA Age: 50years, Occ: Sr Asst, EE R&B R/o. H.no. 5-3-131,Near Bainursing Homes, Budawaripet,Nirmal. ....Opponents
Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 10-04-2025 for your appearance On that day you have to appear in person at 11.00 A.M . Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.
DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
ARB. No. 352 OF 2022
Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED., Represented by its Divisional Legal Officer, RAMPUR, Branch, V Ramesh S/o Kanakaiah Aged about 33 Years, R/o. Karimangar. ..Disputant
VERSUS
PRABHA RANI JOGINIPELLY & Others
1.PRABHA RANI JOGINIPELLY, W/o. Raj Gopal Rao, aged about: 60years, Occ: Income From House Property, R/o.H.NO.10-1-246, 247, RAMNAGAR, KARIMNAGAR, TELANGANA.
2. RAJ GOPAL RAO JOGINIPELLY, s/o. THIRUPATHI RAO, aged about 61 years, Occ: Income From House Property, R/o.HNO.10-1-24 6 ,247, RAMNAGAR, KARIMNAGAR, TELANGANA.
4.VENKAT RAMANA RAO BOINPALLY, s/o. VENKAT RAO, aged about 52 years, Occ: Private Employee Karimnagar, R/o. HNO.3-45, SUDDALA, KONARAOPET, SIRICILLA, TELANGANA. ....Opponents
Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 10-04-2025 for your appearance On that day you have to appear in person at 11.00 A.M . Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.
DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
ARB. No. 268 OF 2023
Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED., Represented by its Divisional Legal Officer, GANDHI ROAD, Branch, V Ramesh S/o Kanakaiah Aged about 33 Years, R/o. Karimangar. ...Disputant
VERSUS
RAVINDAR KAPURABOINA & Others
1. RAVINDAR KAPURABOINA, S/o. KOMURAIAH, Aged about: 55 years, Occ: DRIVER T.S.R.T.C-I DEPOT, KARIMNAGAR, R/o. H.NO.1-74, GATTIPALLY, KARIMNAGAR, TELANGANA.
2. SRINIVASA RAO PERALA, S/o. BUCHA RAO, Aged about 57 years, Occ: DRIVER GR-I KARIMNAGAR-1, R/o.5-7-159, HOUSING BOARD COLONY, KARIMNAGAR, TELANGANA.
4.MADHU GANDHAM, S/o. LAXMAIAH, Aged about 41 years, Occ: DRIVER GR-II KARIMNAGAR-1 , R/o.H.NO: 21-2-120/1, MARKANDEYA NAGAR, GODAVARIKHANI,PEDDAPALLY, TELANGANA.
5. SANTHOSH KUMAR ALLENKI, S/o. RAMULU, Aged about 40 years, Occ: HOUSE PROPERT M/S.SRI SAI MANIKESHWARI MATHA GENERAL STORES AT HYDERABAD, R/o.H.NO: 14-81/ F401, RAGHAVENDRA COLONY, BHEEMARAM GUDA PATANCHERU,HYDERABAD, TELANGANA. ....Opponents
Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 10-04-2025 for your appearance On that day you have to appear in person at 11.00 A.M . Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.
DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
ARB. No. 1323 OF 2021
Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED., Represented by its Divisional Legal Officer, Suryanagar, Branch, V Ramesh S/o Kanakaiah Aged about 33 Years, R/o. Karimangar. ...Disputant
VERSUS
Raju Gannu & Others
1.Raju Gannu, S/o. Buchaiah, Age: 52yrs, Occ: Sri Raja Rajeshwara Medical And General Store, R/o. H.no: 6-231, Chowrasta Mulkanoor, Beemdevarapali, Knr.
2. Narsingam Dorumatla, S/o. Rajaiah, Age: 53yrs, Occ: Ar Police Constable Knr, R/o. H.no: 3-6-572, Subhashnagar, Karimnagar.
3.Shekar Dharmapuri, S/o. Ram Prasad, Age: 53yrs, Occ: Police Constable Cid Knr, R/o. H.no: 5-7-272, Hb Colony, Karimnagar. .... Opponents
Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 10-04-2025 for your appearance On that day you have to appear in person at 11.00 A.M . Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.
DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
ARB. No. 184 OF 2021
Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED., Represented by its Divisional Legal Officer, VIDYANAGAR, Branch, V Ramesh S/o Kanakaiah Aged about 33 Years, R/o. Karimangar. ...Disputant
VERSUS
SYED YOUSUF PASHA & Others
1.SYED YOUSUF PASHA S/o. Ismail, Age: 26years, Occ: Al Kareem Battery World And Car Decors, R/o. H.no. 8-6-169, Kothi Rampur, Karimnagar.
2. MOHD ABDUL NAYEEM S/o. Md. Gafaar, Age: 49years, Occ: RTA Agent, Travelling Goods, R/o. H.no. 7-3-260, Mankammathota, Karimnagar.
3. KHAJA KHAIRUDDIN S/o. Khaja Zaheeruddin, Age: 52years, Occ: Building Material Supply, R/o. H.no. 7-4-310, Kashmeer Gadda, Karimnagar.
4. MOHAMMED AFZALUDDIN S/o. Md. Bhasheeruddin, Age: 58years, Occ: M/S Afzal Electronics, R/o. H.no. 6-2-598, Hussainpura, Karimnagar.
6. SYED TAJUDDEEN S/o. Ameedkadiri, Age: 60years, Occ: M/S Taj Foot Wear, Bus Stand Road, R/o. H.no. 2-7-196, Bus Stand Road, Karimnagar. ....Opponents
Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 10-04-2025 for your appearance On that day you have to appear in person at 11.00 A.M . Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.
DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
ARB. No. 101 OF 2023
Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED.,Represented by its Divisional Legal Officer, KARIMNAGAR-8, COLLECTORATE, Branch, V Ramesh S/o Kanakaiah Aged about 33 Years, R/o. Karimangar. ..Disputant
VERSUS
SRIKANTH GARREPALLY & Others
1.SRIKANTH GARREPALLY, S/o. MALLESHAM, Aged About: 28 Years, Occ: PRIVATE EMPLOYEE IN ANJANI SUPER MARKET I.B COLONY PEDDAPALLY, R/o. H.NO.T2-489 IB COLONY, RAMAGUNDAM, GODAVARIKHANI, PEDDAPALLY, TELANGANA.
2. RAJAIAH PALLE, S/o. RAMAIAH, Aged About: 64 Years, Occ: PENSIONER RETIRED SINGARENI EMPLOYEE PEDDAPALLY, R/o. H.NO. T2-489 IB COLONY, RAMAGUNDAM,GODAVARIKHANI, PEDDAPALLY, TELANGANA.
3. SAGAR DODLA, S/o.SRINIVAS, Aged About: 29 Years, Occ: GENERAL MAZDOOR GODAVARI KHANI 1 INCLINE RAMAGUNDAM PEDDAPALLY , R/o. H.NO. 12-46, SUBHASH NAGAR, BHUPALPALLY, TELANGANA.
4. KONDAL REDDY ANANTHULA, S/o. SIDDHA REDDY, Aged About: 39 Years, Occ: AYURVEDIC DOCTOR IB COLONY GODAVARI KHANI,PEDDAPALLY, R/o.H.NO. 6-5-59/14, IB COLONY, GODAVARIKHANI ,PEDDAPALLY, TELANGANA.
5. SRINIVAS BADE, S/o. CHANDRAIAH, Aged About: 51 Years, Occ: GENERAL MAZDOOR R.G.M MEDIPALLI 1 AREA RAMAGUNDAM, PEDDAPALLY, R/o.H.NO.0, ALLURU, KAMANPOOR, PEDDAPALLY, TELANGANA. ...Opponents
Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 10-04-2025 for your appearance On that day you have to appear in person at 11.00 A.M . Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.
DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
ARB. No. 109 OF 2023
Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED., Represented by its Divisional Legal Officer, SIRICILLA, Branch, V Ramesh S/o Kanakaiah Aged about 33 Years, R/o. Karimangar. ...Disputant
VERSUS
SRINIVAS THADOORI & Others
1.SRINIVAS THADOORI, S/o. MALLAIAH, Aged About: 38 Years, Occ: S.G.T M.P.P.S BAKURPALLY, R/o.H.NO.11-100, HANUMAN NAGAR, POTHUGAL, MUSTABAD,RAJANNA SIRICILLA, TELANGANA.
2.DASS PITLA, S/o. RAJAIAH, Aged About: 40 Years, Occ: LECTURER GOVT.DEGREE COLLEGE GAMBHIRAOPET, R/o. H.NO. 18-62, VENKAYYAKOTA, MUSTABAD, RAJANNA SIRICILLA, TELANGANA. ....Opponents
Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 10-04-2025 for your appearance On that day you have to appear in person at 11.00 A.M . Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.
DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
ARB. No. 95 OF 2023
Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED., Represented by its Divisional Legal Officer, VIDYANAGAR, Branch, V Ramesh S/o Kanakaiah Aged about 33 Years, R/o. Karimangar. ...Disputant
VERSUS
JAKKU SRIDHAR & Others
1.JAKKU SRIDHAR, S/o. RAJA LINGAM, Aged About: 28 YRS, Occ: SUPERVISER VARALAXMI TRANSPORT KARIMNAGAR, R/O.H.NO: 7-30, LAXMIPUR, MALKAPUR, KARIMNAGAR, TELANGANA.
2.SRIRAM VENKATESH, S/o. SHANKARAIAH, Aged About: 38 YRS, Occ: TSM GOVT DISTRICT HOSPITAL PEDDAPALLY, R/O.H.NO: 4-22, ASIFAGAR, KARIMNAGAR, TELANGANA.
3.PENTA ANJAIAH, S/o.MALLAIAH, Aged About: 45 YRS, Occ: SCHOOL ASST ZPHS, GATTUBUTHKUR GANGADHARA, R/O.H.NO: 6-30, NEAR HANUMAN TEMPLE, REKURTHY, KARIMNAGAR, TELANGANA.
4.RANGANAYAKULA SRINIVAS, S/o.RANGA CHARY, Aged About: 42 YRS, Occ: SUB TREASURY OFFICER, R/O.H.NO: 6-63, VIJAYAPURI COLONY, REKURTHY, KARIMNAGAR, TELANGANA.
5.RAJALINGAM JAKKU, S/o. POCHAIAH, Aged About: 50 YRS, Occ: IIALARI WHITE WATER BULINES LAXMIPUR, KARIMNAGAR, R/O.H.NO: 7-30, MALKAPUR, KARIMNAGAR, TELANGANA. ....Opponents
Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 10-04-2025 for your appearance On that day you have to appear in person at 11.00 A.M . Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.
DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
ARB. No. 16 OF 2017
Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED., Represented by its Divisional Legal Officer, Gandhi Road, Branch, V Ramesh S/o Kanakaiah Aged about 33 Years, R/o. Karimangar. ...Disputant
VERSUS
MYANA MADHUKAR & Others
1. MYANA MADHUKAR S/o. Rajalingam Age: 39years, Occ: Prop: Sagar Paints, Muncipal Complex, Karimnagar, R/o. H.no. 3-105, Vill: Desharajpally, Mdl: Ramadugu, Dist: Karimnagar.
3. MARRI ANIL KUMAR S/o. Shankaraiah Age: 35years, Occ: Police Constable-2797, Dist. Guards, Karimnagar, R/o. H.no. 8-2-320 (New), Kattarampur, Karimnagar. ....Opponents
Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 10-04-2025 for your appearance On that day you have to appear in person at 11.00 A.M. Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.
DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు

నవతెలంగాణ-గోదావరిఖని:
తెలంగాణ అసెంబ్లీలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తూ, అదేవిధంగా ఎస్సీ వర్గీకరణను ఏకగ్రీవంగా ఆమోదించడం పట్ల ఎన్టీపీసీ పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం సంబురాలను నిర్వహించారు. ఎఫ్‌ఐసి క్రాస్ రోడ్డు వద్ద డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ బిసి సెల్ ఎన్టీపీసీ పట్టణ అధ్యక్షుడు కంది ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎన్టీపీసీ పట్టణ అధ్యక్షుడు ఆసిఫ్ పాషా, బీసీ జిల్లా కార్యదర్శి మామిడాల



రాజేశం, నాయకులు ముచ్చకుర్తి రమేష్, లంబ కిషన్ రెడ్డి, నరసింహా రెడ్డి, పద్మ, సాయి మాధవి, సరిత, సునీత, మాధవి, తదితరులున్నారు.

ఉచిత వైద్య శిబిరం...

నవతెలంగాణ-జగిత్యాల
జగిత్యాల రూరల్ మండలం ఆర్బన్ కార్యాలయ సిబ్బంది డీఆర్వో కార్యాలయంలో బిపి. కిడ్నీ కొలెస్ట్రాల్,స్కిన్ ప్రాబ్లమ్స్. థైరాయిడ్. గుండె జబ్బుల గురించి ఇంకా 5 అంశములకు సంబంధించి ప్రాథమిక పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమాదేవి మండల పంచాయతీ అధికారి రవిబాబు, డాక్టర్ కందుకూరి ప్రమోద్, శ్రీనివాస్ డాక్టర్ ఆకుల శ్రీనివాస్ డాక్టర్ సంతోష్ గారలతోపాటు ఖిలా గడ్డ వైద్య సిబ్బంది పాల్గొని ఉద్యోగులందరికీ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ఉద్యోగ బాధ్యతలు కుటుంబ బాధ్యతలు, ఆర్థిక సమస్యల వల్ల చాలామంది అనారోగ్యానికి గురి అవుతున్నారని ముందు జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కుటుంబంలో అందరూ ఆరోగ్యంగా ఉంటే ఆర్థిక సమస్య ఉండదన్నారు.

విద్యాశాఖకు తగ్గిన కేటాయింపులు

నవతెలంగాణ-జగిత్యాల టౌన్
కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న 15 శాతం హామీకి ఆమడదూరంలో విద్యాశాఖకు కేటాయింపులు జరిగాయని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తిరుకోవెల శ్యామ్ సుందర్, అంబటి భూమేశ్వర్ పేర్కొన్నారు. ఈ సంవత్సరం రూ.304,965 కోట్ల బడ్జెట్‌లో విద్యకు కేటాయించింది రూ.23108 కోట్లు (7.57 శాతం). గత సంవత్సరం రూ 274058 కోట్ల బడ్జెట్‌లో విద్యకు కేటాయించింది. రూ.21292 కోట్లు (7.77 శాతం) అంకెల్లో రూ.1816 కోట్లు పెరిగినట్లుగా ఉన్నప్పటికీ శాతాల్లో చూస్తే గత సంవత్సరం కంటే తగ్గిందన్నారు. విద్యాశాఖ పరిధిలో ఉన్న 26067 పాఠశాలలను గాలికొదిలేసి, రెసిడెన్షియల్, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ గురించి మాత్రమే ప్రభుత్వం మాట్లాడుతున్నది. గురుకులాల్లో చదివేది 5.5 లక్షల మంది మాత్రమే. ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలల్లో చదివే విద్యార్థులు16 లక్షలు. వారిలో అత్యధికులు బడుగు, బలహీన వర్గాల వారు, బాలికలు. వీరికి నాణ్యమైన విద్య అందించడానికి ఈ కేటాయింపులు ఏమాత్రం సరిపోవన్నారు. చేసింది.

సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో ఆనంద దినోత్సవం

నవతెలంగాణ-జగిత్యాల టౌన్
తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఆనంద దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ జిల్లా కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు 70వ జన్మదిన వేడుకలను ఘనంగా జరిపారు. అనంతరం సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ మనిషి జీవిత పరమార్థం ఆనందంగా జీవించడమేనన్నారు. సీనియర్ సిటిజన్లు నిన్నటి గురించి చింతించడం, రేపటి గురించి ఆలోచించడం మానివేసి నేటిని ఆస్వాదించడమే ఆనందానికి అసలైన మార్గమని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, పెన్షనర్ల జిల్లా సహాయ అధ్యక్షుడు పి.సి.హన్మంత్ రెడ్డి, సీనియర్ సిటిజన్స్ జిల్లా కోశాధికారి వెల్ముల ప్రకాష్‌రావు, ఉపాధ్యక్షుడు ఎం.డి.యాకూబ్, తదితరులు పాల్గొన్నారు.

మహేష్ కుమార్ గౌడ్‌కు ఘన సన్మానం

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం



బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీ బిల్లు ఆమోదం తెలపడానికి కృషిచేసిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు. శాసనమండలి సభ్యులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను హైదరాబాదులో ఇబ్రహీంపట్నం మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సోషల్ మీడియా కో కన్వీనర్ కట్ట మనోజ్ యాదవ్ హైదరాబాదులో మహేష్ కుమార్ గౌడ్ నివాసంలో శాలువాతో ఘనంగా సత్కరించారు

ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ పరీక్షలు

నవతెలంగాణ-జగిత్యాల టౌన్
తెలంగాణలో మార్చి 6 వ తేదీన ప్రారంభమైన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర జనరల్ విద్యార్థులకు పరీక్షలు ముగిశాయి. గురువారం జరిగిన రసాయన శాస్త్రం,వాణిజ్య శాస్త్రం, ఒకేషనల్ బ్రిడ్జి కోర్సు పరీక్షలో 5984 విద్యార్థులకు గాను 5848 విద్యార్థులు హాజరవగా, 136 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఈ పరీక్షలలో విద్యార్థులు అనుకున్న విధంగా మార్కులు స్కోరు చేయలేమనుకుంటే రాబోయే మే నెలలో జరిగే అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల్లో మంచి మార్కులు పొందే అవకాశం ఉందని, కావున సమయాన్ని వృధా చేయకుండా ఆయా సబ్జెక్టులు ప్రిపేర్ కావాల్సిందిగా ఇంటర్ విద్య జిల్లా నోడల్ అధికారి, పరీక్షల కన్వీనర్ బి. నారాయణ ఒక ప్రకటనలో తెలియజేశారు.

తడిపొడిపై అవగాహన

నవతెలంగాణ-కోరుట్ల
తడి పొడి హానికరమైన చెత్త, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పై మున్సిపల్ అధికారులు మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ ఆధ్వర్యంలో గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ-సర్వేక్షన్ 2024-25లో భాగంగా కోరుట్ల ప్రజలు పరిసరాల పరిశుభ్రత, తడి చెత్త పొడి చెత్త, హానికరమైన చెత్త, 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం గల ప్లాస్టిక్ వాడకం నిషేధం ఉందని, మీ ఇంటి నుండి వచ్చే చెత్తను తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేసి, తడి చెత్తను ఆకుపచ్చ రంగు డబ్బాలో,పొడి చెత్తను నీలిరంగు డబ్బాలో వేసి మున్సిపల్ వాహనాలకు ఇవ్వాలని,. తడి చెత్తను కంపోస్ట్ సెంటర్ కు తరలించి ఎరువుగా తయారు చేస్తారని, పొడి చెత్తను డి.ఆర్. సి.సి, సెంటర్‌కు తరలిస్తామని తెలిపారు. కావున పట్టణ ప్రజలు తమ ఇంటి నుండి వచ్చే చెత్తను తడి చెత్త, పొడి, హానికార చెత్తలు గా వేరు చేయుటకు ప్రజలందరూ సహకరించాలని కోరారు

మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

నవతెలంగాణ-కోరుట్ల
పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని ప్రముఖ ఆధ్యాత్మిక గురువులు రామకృష్ణ చారి, ఖాజీ ఎండి. బాలీఖ్ అన్నారు. పట్టణంలోని మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ ఆధ్యాత్మిక గురువులు రామకృష్ణ చారి, ఖాజీ బాలీఖ్‌లు మాట్లాడుతూ సర్వమత సారం ఒక్కటేనని, అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని అన్నారు. మనుషులంతా సోదర భావంతో ఉండాలన్నారు.లౌకిక విలువలు కాపాడతూ.. ప్రజల్లో ఐక్యత, స్నేహ భావాన్ని పెంపొందించే విధంగా జర్నలిస్టు చేపట్టిన బృహత్తర కార్యక్రమాన్ని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఐఎంఏ ప్రతినిధులు డా. అనూప్ రావు,డా. రేగుంట రాజేష్ ,డా.రమేష్, ధర్మారం తహసీల్దార్ వకీల్, ఆర్‌ఐలు అమర్ సమద్, మహమూద్,సీనియర్ జర్నలిస్ట్ గంగుల రామ్ గోపాల్, ముక్కెర చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

బీసీ బిల్లు ఘనత కాంగ్రెస్‌దే...

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం
బీసీ బిల్లు ఘనత కాంగ్రెస్ పార్టీకే చెల్లుతుందని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గం ఇన్‌చార్జీ జువ్వాడి నర్సింగరావు అన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని కోమటి కొండాపూర్ గ్రామంలో మండల ఎస్సీసెల్ అధ్యక్షులు దూదిగాం గంగాధర్ తల్లి మృతిచెందగా ఆ కుటుంబాన్ని గురువారం కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జీ జువ్వాడి నర్సింగరావు సందర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ఇందిరా గాంధీ చౌరస్తా వద్ద రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, టీపీసీసీ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు దామెర రాజనర్సింహా, పొన్నం ప్రభాకర్ గౌడ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం నర్సింగరావు మాట్లాడుతూ ఎవరు చేయలేని సాహసాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసి చూపించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి,పాల్గొన్నారు.

ఇందిరమ్మ కాలనీ, అన్నపూర్ణకాలనీ సమస్యలను పరిష్కరించండి

- నగర డిప్యూటీ కమిషనర్‌కు సీపీఐ(ఎం) నాయకుల వినతి

నవతెలంగాణ-గోదావరిఖని:
రామగుండం కార్పొరేషన్ 2వ డివిజన్ ఇందిరమ్మ కాలనీ, అన్నపూర్ణ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రోడ్డు నిర్మించాలని, మిషన్ భగీరథ నీరు అందించాలని, ఇందిరమ్మ కాలనీ సమీపాన ప్రభుత్వ భూమిలో పేద ప్రజలు నిర్మించుకున్న ఇండ్లకు ఇంటి నెంబర్లను కేటాయించాలని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్‌కు సీపీఐ(ఎం) ఎన్టీపీసీ, రామగుండం ఏరియా కమిటీ నాయకులు గురువారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) ఎన్టీపీసీ రామగుండం ఏరియా కమిటీ కార్యదర్శి ఎం.రామాచారి, డివిజన్ కార్యదర్శి గీట్ల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ కాలనీలో గత 15 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న కాలనీ వాసులు ఇప్పటికీ రోడ్లు, డ్రైనేజీ, డ్రింకింగ్ వాటర్ లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, ఇందులో నుంచి వచ్చే మురుగు నీరు రోడ్లపైనే నిలువ ఉంటుందని, వర్షాకాలం వచ్చిందంటే అటు వర్షపు నీరు, డ్రైనేజ్ వాటర్ నిలిచి దుర్గంధంతో అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, పూర్తి స్థాయిలో



డిప్యూటీ కమిషనర్‌కు వినతి అందజేస్తున్న సీపీఐ(ఎం) నాయకులు

అన్ని లైన్లలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించాలని, డ్రైనేజీ వేసిన లైన్‌లో నిర్మించాలని, మిషన్ భగీరథ పైప్ లైన్ వేసిన ప్రాంతాలలో త్రాగు సరఫరా చేయాలని కోరారు. అలాగే అన్నపూర్ణ కాలనీ ప్రభుత్వ పాఠశాల వెనుక రోడ్డు, డ్రైనేజ్ లేని కారణంగా వర్షా కాలంలో నీరు నిలిచి రాకపోకలకు ఇబ్బందిగా ఉంటుందని, సెయింట్ మాథ్యూస్ స్కూల్ రోడ్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కుండీలపై వేసిన బిళ్ళలు కుంగిపోయి వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉందని, అలాగే ఇందిరమ్మ కాలనీ ప్రక్కన ప్రభుత్వ భూమిలో ఇండ్లు నిర్మించుకున్న వారికి ఇంటి నంబర్లను కేటాయించాలని, ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని, రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్, నీటి సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

రైతాంగాన్ని నట్టేట ముంచారు..

- రుణమాఫీ అయ్యేదాకా పోరాడుతాం..
- చలో అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన ఐక్య వేదిక

నవతెలంగాణ జగిత్యాల
ఈ నెల 24న తలపెట్టిన రైతన్నల చలో అసెంబ్లీ' ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ జగిత్యాల జిల్లా రైతు ఐక్య వేదిక అధ్యక్షులు నల్ల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో రైతు ఐక్యవేదిక నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి, జిల్లా నాయకులు భంగ్డెల మల్లయ్య, నేరెళ్ల భూమరెడ్డి, ఏలేటి నరసింహారెడ్డి ,పిలుపునిచ్చారు, గురువారం కొడిమ్యాల మండల కేంద్రంలోని అంగడి బజార్లో రైతులతో మాట్లాడుతూ రైతు ప్రభుత్వం అంటూ మాటలు చెబుతూ అధికారంలోకి వచ్చాక వ్యవసాయాన్ని నిర్వీర్యం చేసిన ప్రభుత్వ వైఖరికి నిరసనగా,రైతాంగం ఎదుర్కొంటున్న పసుపుకు మద్దతు ధర,వందశాతం రుణమాఫీ అమలు,రైతు భరోసా అమలు లాంటి రైతాంగం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారానికై పార్టీలకతీతంగా రైతులు



చలో అసెంబ్లీ ముట్టడి పాల్గొన్నాలని పిలుపునిచ్చారు.

అసెంబ్లీ ముట్టడికి సిద్ధమవుతున్న అన్నదాత...
రుణమాఫీ అమలుకాని రైతులు పోరుబాట పట్టారు. ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలన్న డిమాండ్‌తో ఈనెల 24న చలో అసెంబ్లీ నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నారు. ఇప్పటికే బ్యాంకుల ముందు,ప్రభుత్వ ఆఫీసుల ముందు ధర్నాలు చేస్తున్న ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేకపోవడంతో ఆగ్రహించిన రుణమాఫీ కాని రైతులు.. నేను సైతం అంటూ ఎవరికివారు నడుం బిగించి పోరాటడానికి సిద్ధమవుతున్నారు.. పంట పండించడమే కాదు తాము తలుచు కుంటే ప్రభుత్వ మెడలు వంచగలమని నిరూపించడానికి రాజధాని వేదికగా మరో పోరాటానికి సిద్ధమై చలో రాజధాని కి రైతన్న అనే నినాదంతో ముందుకు సాగుతు.. రైతులకు ఇచ్చిన హామీలను హామీలులో జాప్యానికి నిరసనగా ఏకమవుతున్నారు. ఈ కార్యక్రమంలో రైతు ఐక్యవేదిక జిల్లా నాయకులు నేరెళ్ల భూమరెడ్డి, మల్లయ్య మండల రైతు ఐక్యవేదిక నాయకు,లు ఏలేటి నరసింహారెడ్డి, చల్ల శ్రీనివాసరెడ్డి, సాగర్ రావు ,ప్రమోదరావు అక్కన పెల్లి నరేష్, రాచకొండ చందు, సందిరెడ్డి రామిరెడ్డి ,కొట్టాల ముత్యంరెడ్డి, వడ్లకొండ బుచ్చి రాములు, రమేష్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు..

సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం


నవతెలంగాణ-ఓదెల
మండలంలోని కొలనూరు గ్రామంలో బుధవారం బడుగు బలహీన వర్గాల శ్రేయస్సుకు పెద్దపీట వేసిన ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల కాంగ్రెస్ నాయకులు పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. తెలంగాణ రాష్ట్ర శాసనసభలో ఎస్సీ వర్గీరణకు చట్టబద్ధత,42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లులకు ఏకగ్రీవ ఆమోదం తెలిపిన శుభ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు,గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ అసెంబ్లీలో బీసీ కులగణన,ఎస్సీ వర్గీకరణ బిల్లులను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆమోదించుకున్నామన్నారు.



స్వతంత్ర భారత దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో కూడా కులగణన జరగలేదన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు కామారెడ్డి డిక్లరేషన్, చేవెళ్ల డిక్లరేషన్ను ప్రకటించి ఇప్పుడు ఆమోదం తెలపడం పట్ల హర్షణీయ మన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సామ ఢిల్లీ శంకర్, కుంచం మల్లయ్య,పల్లపు కొమురయ్య,పాకాల కరుణాకర్, కోమల్ల సూదన్,సామ మోహన్ కుమార్, బండారి చంద్రయ్య,అట్టపల్లి మధు,పాల్గొన్నారు.

దంత వైద్య శిబిరం

నవతెలంగాణ-గోదావరిఖని:



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

రామగుండం కార్పొరేషన్ 11వ డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ పెద్దెల్లి తేజశ్వి ప్రకాష్ ఆధ్వర్యంలో శ్రీకాంత్ టెండల్ ఆసుపత్రి వారిచే గురువారం దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సిరి చందన్, డాక్టర్ రేష్మలు దంత వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది మోహన్, ప్రశాంత్, రచన, ఈర్ల ఓదెలు, తదితరులున్నారు.

కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

నవతెలంగాణ-గోదావరిఖని:



సింగరేణిలో కాంట్రాక్టు కార్మి కుల సమస్యల పరి ష్కారం కోసం ఏఐటీయూసీ నిరంతరం కృషి చేస్తు ందని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆర్జీ-1 అధ్యక్షులు ఎం.ఎ.గౌస్ అన్నారు. గురువారం సింగరేణి సెక్టార్-2లోని సి జోన్‌లో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులను కలిసి అనంతరం ఆయన మాట్లాడారు. గత కొన్ని సంవత్సరాలుగా పని చేస్తున్న సి జోన్, డి జోన్ కార్మికులను యాజమాన్యం టెండర్ కాలపరిమితి ముగిసిందని ఇరవై రోజుల పాటు పనిలోకి తీసుకోకుండా పక్కకు పెడితే ఏఐటీయూసీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆర్జీ-1 సివిల్ అధికారులతో మాట్లాడి విధుల్లోకి తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు కోట వెంకన్న, చంద్రయ్య, ఐలమ్మ తదితరులు పాల్గొన్నారు.

రంజాన్‌కు అన్ని ఏర్పాట్లు

ఏర్పాట్లను పరిశీలించిన నాయకులు, అధికారులు

నవతెలంగాణ-గోదావరిఖని:



రంజాన్ పర్వదినం సందర్భంగా గోదావరిఖని పట్టణంలోని ఈద్గాల వద్ద చేస్తున్న ఏర్పాట్లను కాంగ్రెస్ నాయకులు, రామ గుండం కార్పొరేషన్, సింగరేణి అధికారులు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్, మాజీ కార్పొరేటర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ రంజాన్ పర్వదిన వేడుకల సందర్భంగా ముస్లిం సోదరులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవ్వకుండా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్ని అసౌకర్యాలను కల్పిస్తున్నారని అన్నారు. ప్రధానంగా ఈద్గాల ప్రదేశాలలో క్లీనింగ్ చేయడంతోపాటు కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారని, ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేసేందుకు వేదిక, వేసవి సందర్భంగా మంచినీటి సదుపాయం, టెంట్లు వేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఎండి.ముస్తాఫా, బిసి సెల్ అధ్యక్షులు గట్ల రమేష్, కాంగ్రెస్ నాయకులు, రామగుండం కార్పొరేషన్, సింగరేణి అధికారులు ఉన్నారు.

మహాధర్నాలో పాల్గొన్న ఎల్ఐసీ ఏజెంట్లు

నవతెలంగాణ-ముత్తారం:
దేశ రాజధాని ఢిల్లీలోని రాంలీలా మైదానంలో భారతీయ జీవిత బీమా ఏజెంట్ల సమాఖ్య ఆధ్వర్యంలో జరిగిన మహాధర్నాలో ఎల్ఐసీ మంథని ఏజెంట్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎల్ఐసీ ఏజంట్, కాంగ్రెస్ మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు వాజిద్ పాషా మాట్లాడుతూ పాలసీదారులకు బోనస్ పెంచడం కోసం, పాలసీలపై విధించే జీఎస్టీని తొలగించాలని ఈ మహాధర్నా చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఇవి అమలైతే ప్రజలు జీవిత బీమా ఎక్కువ మంది చేయించుకుంటారని, జిఎస్టి ఉండటం వల్ల ప్రీమియం ఎక్కువ మొత్తంలో కట్టాల్సి వస్తుందని, అందువల్లనే జీవిత బీమా చేసుకునేందుకు ప్రజలు వెనుకడుగు వేస్తున్నారని అన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం స్పందించి వీటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో మంథని ఎల్ఐసి ఏజంట్లు పాలోజి నరసింహాచారి, తన్నీరు లక్ష్మణ్, కొప్పుల బాలయ్య, మాచిడి రమేష్ గౌడ్ తదితరులున్నారు.

ఏప్రిల్ 6న రక్తదాన శిబిరం

నవతెలంగాణ-మంథని:



మాజీ ప్రధాని అటల్ బిహారి వాజపేయి శతజయంతి ఉత్సవాల సందర్భంగా మంథనిలో ఏప్రిల్ 6న రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్టు విద్యార్థి యువత వ్యవస్థాపక అధ్యక్షులు కొండెల మారుతి పేర్కొన్నారు.గురువారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయ్ శత జయంతి ఉత్సవ సందర్భంగా మంథని ప్రభుత్వ హాస్పిటల్‌లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని ఈ రక్తదాన శిబిరంలో వాజపేయి అభిమానులు, యువకులు,హాజరై రక్తదానం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వేల్పుల సత్యం,తదితరులు పాల్గొన్నారు.

చిల్లపల్లి గ్రామపంచాయతీని సందర్శించిన రాజస్థాన్ బృందం

నవతెలంగాణ-మంథని



దేశస్థాయిలో వుమెన్ ఫ్రెండ్లీ అవార్డును పొందిన చిల్లపల్లి గ్రామ పంచాయతీని గురువారం రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన ప్రజా ప్రతినిధులు,అధికారుల బృందం సందర్శించారు. చిల్లపల్లి గ్రామస్థులు వారికి బతుకమ్మలతో,కోలాటాలతో స్వాగతం పలికారు. తెలంగాణ రాష్ట్రంలోని చిల్లపల్లి గ్రామ పంచాయతీలో జరుగుతున్న అభివృద్ధి పనులు,ప్రజలకు అందిస్తున్న సేవలకు సంబంధించిన అన్ని వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ నోడల్ ఆఫీసర్ అనిల్ కుమార్,జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య, డీఎల్‌పీవో కె.సతీష్ కుమార్, ఎంపీడీవో శశికళ,మంథని ఐఐసి నోడల్ ఆఫీసర్ రాఘవులు,డిస్ట్రిక్ ట్రైనింగ్ మేనేజర్ సురేందర్,మాజీ సర్పంచి కొమ్ము పద్మ- కొమురయ్య, మాజీ ఉపసర్పంచి,వార్డు సభ్యులు పాల్గొన్నారు.

నివాళులు...

నవతెలంగాణ-రామగిరి



మండలంలోని బేగంపేట గ్రామానికి చెందిన స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుడు తోటపల్లి సమ్మయ్య బుధవారం రాత్రి మృతి చెందగా, గ్రామనికి చెందిన కాంగ్రెస్ పార్టీ నేత దాసరి శివ గురువారం సమ్మయ్య భౌతికకాయానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. సమ్మయ్య చిన్ననాటి నుండే కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాల్లో చురుకుగా వ్యవహరించే వాడని కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుడిని కోల్పోవడం తమకు తీరని లోటని దాసరి శివ అన్నారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కలువల శంకర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వంతెన నిర్మాణానికి స్థల పరిశీలన

నవతెలంగాణ-ఓదెల



స్థలం పరిశీలన చేస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

మండలంలోని రూప్ నారాయణ పేట గ్రామ సమీపంలోని మానేశారు నదిపై వంతెన నిర్మాణానికి గురువారం పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమ ణారావు అధికారులతో కలిసి స్థలం పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణరావు మాట్లాడుతూ రూప్ నారాయణపేట వద్ద మానేరు నదిపై వంతెన నిర్మిస్తే ఓదెల మండల ప్రజలకు జమ్మికుంట, వరంగల్ పోవాలంటే సుమారు 10 కిలోమీటర్ల దూరం తగ్గుతుంద న్నారు.భూ సర్వే పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి అధికారులు, సర్వేయర్లు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్షల ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-ఎలిగేడు



ఎలిగేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నుంచి జరగనున్న పదో తరగతి పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాధికారి అనసూరి నరేంద్ర చారి తెలిపారు. గురువారం పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన ఎంఈవో ఏర్పా ట్లపై ఉపాధ్యాయులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడు తూ ఎలిగేడు,సుల్తాన్‌పూర్, ధూళికట్ట ప్రభుత్వఉన్నత పాఠశాలలకు చెందిన 69 మంది విద్యార్థులలో 31మంది బాలికలు,38 మంది బాలురు ఎలిగేడు కేంద్రంలో పరీక్షలను రాయనున్నట్లు తెలిపారు. విద్యార్థుల సంఖ్యకనుగుణంగా పరీక్ష కేంద్రంలో మూడు గదులను కేటాయించి, ముగ్గురు ఇన్విజిలేటర్లు, ఒక క్లర్కు విధులు నిర్వహిస్తారని తెలిపారు.

ఆస్తిపన్ను చెల్లించని వ్యాపారసంస్థలు సీజ్

నవతెలంగాణ-కోల్‌సిటీ



బ్యాగుల దుకాణాన్ని సీజ్ చేస్తున్న అధికారులు

ఆస్తిపన్ను చెల్లించని వ్యాపార సంస్థలను రామగుండం నగర పాలక సంస్థ అధికారులు గురువారం సీజ్ చేశారు. లక్ష్మీనగర్ ప్రాంతంలో ఏళ్ల తరబడి ఆస్తి పన్ను బకాయిలు చెల్లించకుండా, పలు దఫాలుగా నోటీసులు జారీ చేసినా స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న నాలుగు వ్యాపార సంస్థలను అదనపు కలెక్టర్, రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్ అరుణ శ్రీ ఆదేశాల మేరకు రెవెన్యూ విభాగం అధికారులు సీజ్ చేశారు. డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి, ఆర్‌వో ఆంజనేయులు, ఆర్‌ఐ శంకర్ రావు, ఖాజా వార్డు అధికారులు సంకీర్తన, శ్రీనివాస్, సాయి తదితరులు పాల్గొన్నారు.

మాంసం వ్యాపారులు నిబంధనలు పాటించాలి



నవతెలంగాణ-కోల్‌సిటీ
మాంసం వ్యాపారులు తమ అమ్మకం దుకాణాల వద్ద మేకలు, గొర్రెలు వధించవద్దని, మాంసం విక్రయాల్లో తప్పకుండా ప్రభుత్వ నిబంధనలు పాటించాలి లేనిపక్షంలో చట్ట రీత్యా చర్య తీసుకుంటామని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు హెచ్చరించారు. అదనపు కలెక్టర్, రామగుండం మున్సిపల్ కమిషనర్ అరుణ శ్రీ ఆదేశాల మేరకు గురువారం రామగుండం నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి నేతృత్వంలో పారిశుధ్య విభాగం అధికారులు తనిఖీలు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా మాంసం దుకాణాల వద్ద మేకలను వధిస్తున్న ముగ్గురు వ్యాపారులను గుర్తించి ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల చొప్పున జరిమానా విధించారు. కుళ్లిన మాంసం వ్యర్థాలు విచ్చలవిడిగా రోడ్లపై పడేయంతో పాటు సమీపంలోని కాలువల్లో పడవేయడం కారణంగా ఆ పరిసరాల్లో దుర్గంధం వ్యాపిస్తోందని ఫిర్యాదులు రావడంతో ఈ తనిఖీలు చేపట్టారు.శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాగ భూషణం, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్, సూపర్‌వైజర్ దయానంద్, సంపత్ తదితరులు ఈ తనిఖీల్లో పాల్గొన్నారు.

పన్నుల వసూళ్లు వేగవంతం చేయాలి

నవతెలంగాణ - చొప్పదండి



చొప్పదండి మున్సిపాలిటీలో పన్నుల వసూళ్లను సిబ్బంది వేగవంతం చేసి 100శాతం లక్ష్యం సాధించాలని హైదరాబాద్ ఆస్తి పన్ను వసూళ్ల ప్రత్యేక అధికారి శ్రీపాద రాజేశ్వర్ ఆదేశించారు. గురువారం ఆయన చొప్పదండి పురపాలక సంఘాన్ని పరిశీలించారు. ఆర్థిక సంవత్సరం 2024-25 ఈ నెల 31తో ముగుస్తున్నందున ఆస్తి పన్ను, నీటి పన్ను, లైసెన్స్ ఫీజు 100శాతం చేయాలని వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లతో సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగరాజు పాల్గొన్నారు.

విత్తన బంతుల తయారీ ఒక యజ్ఞం



నవతెలంగాణ - మానకొండూర్

విత్తన బంతుల తయారీ ఒక మహా యజ్ఞం లాంటిదని, మొక్కలే మనుషుల్ని రక్షిస్తాయని రిసోర్స్ పర్సన్స్ మాడిశెట్టి గోపాల్, కె ఎస్ అనంత ఆచార్య అన్నారు. స్కిల్ డెవలప్మెంట్‌లో భాగంగా శిక్షణ బృందం సభ్యులు గురువారం మానకొండూర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలను సందర్శించి పాఠశాల విద్యార్థులకు సీడ్ బాల్స్ తయారీ, వర్మి కంపోస్ట్ తయారీ విధానాలు, ప్రయోజనాలు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మంద కృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ - మానకొండూర్



ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి మండల ఇన్చార్జి పాముల రమణ ఆధ్వర్యంలో గురువారం మండలకేంద్రంలో నాయకులు పాలాభిషేకం చేశారు. ఎస్సీ వర్గీకరణ కోసం ఎన్నో ఏళ్లుగా అహర్నిశలు కృషి అసెంబ్లీలో వర్గీకరణ బిల్లు అమోందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎల్కపల్లి ఫౌల్. రోడ్డ అంజి, మొడంపల్లి బాబు రావు, కొండ్ర వెంకటస్వామి , రామగిరి.సుమన్. రాములు. పుల్లూరి శ్రీనివాస్, అనిల్, పాల్గొన్నారు.

పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి



పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంఈఓ పావని

నవతెలంగాణ - చిగురుమామిడి

శుక్రవారం నుండి ప్రారంభమయ్యే పదవ తరగతి పరీక్షలకు మండలంలోని జిల్లా పరిషత్ పరీక్షా కేంద్రంలో 119 మంది విద్యార్థులు, అదేవిధంగా జిల్లా పరిషత్ ఇందుర్తి పరీక్షా కేంద్రంలో 137మంది విద్యార్థులు హాజరవుతారని మండల విద్యాధికారి పావని తెలిపారు. ఈసందర్భంగా వారు పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. పదవ తరగతి పరీక్షలు ఉదయం తొమ్మిదిన్నర నుండి, మధ్యాహ్నం పన్నెండున్నర గంటల వరకు ఉంటుందన్నారు. విద్యార్థులు ఎలాంటి భయాందోళన చెందకుండా పరీక్ష రాయాలని, విద్యార్థులంతా తొమ్మిది గంటల వరకు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని కోరారు.

ప్రపంచ పిచ్చుకల దినోత్సవం



నవతెలంగాణ - చిగురుమామిడి

మండలంలోని ములుకనూర్ మోడల్ స్కూల్‌లో ప్రపంచ పిచ్చుకల దినోత్సవం సందర్భంగా గురువారం విద్యార్థులకు డ్రాయింగ్ కాంపిటీషన్, పోస్టర్ మేకింగ్, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు వివిధ రకాల పక్షుల యొక్క గూళ్లను సేకరించి పిచ్చుకలకు, పక్షులకు అవసరమైన వాటర్ ఫీడర్ లను తయారుచేసి ప్రదర్శించారు. విద్యార్థులకు ప్రిన్సిపాల్ హర్జిత్ కౌర్ బహుమతులను అందజేశారు.

పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ - హుజురాబాద్



ఎంఈఓ శ్రీనివాస్

పదోతరగతి పరీక్షలకు అంత సిద్ధంగా ఉన్నట్లు హుజురాబాద్ ఎంఈఓ భూపతి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హుజురాబాద్ మండలంలో ప్రభుత్వ పాఠశాలలు 13, ప్రైవేట్ పాఠశాలలు 9, ఉన్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదివే విద్యార్థులు 244మంది, ప్రైవేటు పాఠశాలలో చదివే విద్యార్థులు 337మంది అని తెలిపారు. మండలంలో పట్టణంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ సెకండరీ, బాలికల పాఠశాల, జిల్లా పరిషత్ సెకండరీ బాలుర పాఠశాలతో పాటు చేల్పూర్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలు ఉన్నాయని అన్నారు. విద్యార్థులు విధిగా హాల్‌టికెట్‌తో పరీక్షకు హాజరుకావాలని కోరారు.

ఆన్లైన్ గేమ్స్ కుటుంబాలను కబళిస్తాయి

ఎస్సై కొత్తపల్లి రవి

నవతెలంగాణ - శంకరపట్నం



ఆన్లైన్ గేమ్స్ కుటుంబాలను కబళిస్తాయని స్థానిక ఎస్సై కొత్తపల్లి రవి అన్నారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ రమ్మీ సర్కిల్, ఆన్లైన్ కార్డ్ గేమ్స్ జోలికి వెళ్లొద్దన్నారు. అలాగే మంచిగా మాట్లాడి ఆకర్షించే ఆఫర్లతో వల వేసి మోసం చేస్తారన్నారు. మొదట లాభాలు చూపించి గేముకు బానిసల్ని చేస్తారని, మీ అత్యాశను ఆసరాగా చేసుకొని ఖాతా ఖాళీ చేస్తారని జాగ్రత్తగా ఉండాలన్నారు. జీవితాల్ని నాశనం చేసే ఇలాంటి యాప్పు డౌన్లోడ్ చేయొద్దు అని యువత జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

శ్రీశైలం ప్రాజెక్టులో ప్రమాదవశాత్తు పడి జమ్మికుంట వాసి మృతి

నవతెలంగాణ - జమ్మికుంట



సాగర్ల సాయి తేజ (ఫైల్)

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోతుకులగూడెం గ్రామానికి చెందిన సాగర్ల సుధాకర్, లక్ష్మి కుమారుడు సాగర్ల సాయితేజ (19)గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీశైలం ప్రాజెక్టులో ప్రమాదవశాత్తు పడి మృతిచెందాడు. కుటుంబ సభ్యులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. సాయితేజ హైదరాబాద్‌లో పాలిటెక్నిక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. తన పుట్టినరోజు సందర్భంగా స్నేహితులతో కలిసి శ్రీశైలం దర్శనానికి వెళ్లాడు. శ్రీశైలం ప్రాజెక్టు వద్ద స్నానం చేస్తుండగా కాలు జారి ప్రమాదవశాత్తు నీటిలో పడి మృతిచెందాడు. విద్యార్థి సాయి తేజ మృతితో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.

బడ్జెట్‌లో విద్యారంగానికి మొండిచేయి..

పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి రత్నం రమేష్

నవతెలంగాణ - కరీంనగర్



రాష్ట్ర బడ్జెట్‌లో విద్యా రంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం మొండి చేయి చూపించిందని పీడీఎస్‌యూ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి రత్నం రమేష్ విమర్శించారు. గురువారం పీడీఎస్‌యూ నగర కార్యవర్గం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేవలం 7. 57శాతం నిధులు కేటాయించడం అనేది విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేయడమే అన్నారు. కార్యక్రమంలో జీవన్, కళ్యాణ్, నవీన్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్ ప్రతులు దహనం

రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి స్వల్ప నిధుల కేటాయింపును నిరసిస్తూ పీడీఎస్‌యూ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని స్థానిక తెలంగాణ చౌక్‌లో బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కూతాటి రాణా ప్రతాప్, ఉపాధ్యక్షుడు కాంసారపు రవితేజ, నాయకులు కొయ్యడ బాబు, ఎండీ అస్లాం, రమేష్, అజయ్, రాజేష్ పాల్గొన్నారు.

ఫీడర్ కాలువల ధ్వంసంపై నీటిపారుదల శాఖ ఈఈకి ఫిర్యాదు

నవతెలంగాణ - శంకరపట్నం





శంకరపట్నం మండలం మొలంగూరు గ్రామ శివారులోని సర్వే నెంబర్ 746ను ఆనుకుని ఉన్న 3ఎల్ కెనాల్ కాలువకు సంబంధించిన ఫీడర్ కాలువలను కొందరు రియల్టర్లు తమ స్వార్థం కోసం ధ్వంసం చేశారని యువజన సమితి రాష్ట్ర కార్యదర్శి మోరె గణేష్ ఆరోపించారు. సర్వే నెంబర్లు 753, 754, 755, 756 మరియు ఇతర సర్వే నెంబర్లలోని దళితుల ప్రభుత్వ సీలింగ్ భూములకు సాగునీరు అందించే ఈ కాలువలను రియల్టర్లు ధ్వంసం చేశారని ఆయన తెలిపారు. ఈ మేరకు నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కు ఫిర్యాదు పత్రం అందజేశారు. అధికారులు స్పందించకపోతే ఏప్రిల్ మొదటి వారంలో సంబంధిత ఫీడర్ కాలువల వద్ద సీలింగ్ భూములలో నిరాహార దీక్షలు చేపడతామని తెలిపారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ - గన్నేరువరం

ఎస్సీ వర్గీకరణ చట్టం బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించడం హర్షణీయమని కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మాతంగి అనిల్ అన్నారు. పారువెల్ల గ్రామంలో కేడీసీసీ జిల్లా డైరెక్టర్ అల్వాల కోటి, కాసింపేట గ్రామంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కల్లేపల్లి కొమురయ్య అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేశారు. దళిత సంఘాల నాయకులతో కలిసి సంబరాలు నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తోపాటు మంత్రులు ఉత్తంకుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. మండల యూత్ అధ్యక్షుడు రాపోలు నవీన్, బుర్ర తిరుపతి గౌడ్, దేశరాజ్ అనిల్, చింతల శ్రీధర్‌రెడ్డి, బొడ్డు సునీల్, రామంచ అంజయ్య పాల్గొన్నారు.

మామిడిలో చీడపీడలపై నివారణపై అవగాహన

నవతెలంగాణ - చొప్పదండి



మామిడిలో చీడపీడల నివారణపై గురువారం రైతులకు డివిజన్ ఉద్యానవన అధికారి చింతల రోహిత్ అవగాహన కల్పించారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, అసాధారణ వాతావరణం కారణంగా మామిడి పిందె రాలడం, కాయ దశలో చీడపీడలు వివరించారు. ఉదయం సాయంత్రం రెండు గంటల చొప్పున నీరు అందించాలన్నారు.

నేత్రాలు సేకరణ

నవతెలంగాణ - తిమ్మాపూర్

మండలంలోని పోరండ్ల గ్రామానికి చెందిన కిన్నెర మల్లయ్య (56) బుధవారం రాత్రి మానకొండూర్ మండలం శంశాబాద్ వద్ద జరిగిన రోడ్ ప్రమాదంలో మృతి చెందాడు. కుటుంబ సభ్యుల అంగీకారం మేరకు మృతుని నేత్రాలను ఎల్ వి ప్రసాద్ కంటి ఆసుపత్రికి దానం చేసారు. తన తండ్రి చనిపోయినా మరొకరి జీవితానికి నేత్రాలు ఉపయోగపడాలనే ఆశయం తో తన తండ్రి నేత్రాలను దానం చేసినట్లు మల్లయ్య కొడుకు అనిల్ పేర్కొన్నారు.

మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ - తిమ్మాపూర్

తిమ్మాపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ కమ్యూనిటీ హాల్లో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఆలువాల సంపత్ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ మాదిగ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కన్నం నర్సయ్య, పారునంది జలపతి, శనివరపు కొమురయ్య, కనకం రాములు, బోయిని సంపత్, అలువాల అనిల్, అలువాలా చందు, టేకు సంపత్ పాల్గొన్నారు.

సీఎం, ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం



నవతెలంగాణ - రామడుగు : ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్లపై శాసనసభలో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన సందర్భంగా రామడుగు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్, బొమ్మరవేణి తిరుపతి ముదిరాజ్, తడగొండ హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ - తిమ్మాపూర్



మండలంలోని పర్లపల్లి గ్రామానికి చెందిన గుడపు గణేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుని కుటుంబానికి హరిత బయో ప్రొడక్ట్స్ (సిఐటియు అనుబంధం) యూనియన్ ప్రధాన కార్యదర్శి మడిపల్లి మహేందర్, ఉపాధ్యక్షుడు గుమ్మడి మహేందర్ రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. రాగుల తిరుపతి, కోశాధికారి పోల్ సంపత్, కార్యవర్గ సభ్యుడు కీసర శ్రీనివాస్ పాల్గొన్నారు.

పదవ తరగతి పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధం

గన్నేరువరం ఎంఈఓ కె.రామయ్య

నవతెలంగాణ - గన్నేరువరం



ఎంఈఓ రామయ్య

పదోతరగతి పరీక్షలు గురువారం నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో సర్వం సిద్ధం చేసినట్లు మండల విద్యాధికారి కె.రామయ్య తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ మండలంలో మూడు ప్రభుత్వ ,రెండు ప్రైవేటు పాఠశాలల్లో కలిపి మొత్తం 214 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్టు తెలిపారు. చీఫ్ సూపరిడెంట్ మహేశ్వర్, డిపార్టెంట్ ఆఫీసర్ శ్రీనివాస్, ఇన్విజిలేటర్లు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం



నవతెలంగాణ - చొప్పదండి : ఎస్సీ వర్గీకరణ బిల్లుకు తెలంగాణ శాసనసభ ఏకగ్రీవ తీర్మానం చేసినందుకు హర్షం వ్యక్తంచేస్తూ చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రి దామోదర రాజనర్సింహ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాసరెడ్డి, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, మాజీ ఎంపిటిసి కూకట్ల తిరుపతి, రాజేందర్‌రెడ్డి, మండల లక్ష్మయ్య, కోలాపురి శ్రీకాంత్, శంకర్, పాల్గొన్నారు.

రామాలయం పునర్నిర్మాణానికి శ్రీకారం

నవతెలంగాణ - చొప్పదండి



చొప్పదండి మండల కేంద్రంలో పురాతన సీతారామచంద్ర స్వామి ఆలయం పునర్నిర్మాణానికి ఈ శ్రీరామ నామమి తరువాత శ్రీకారం చుడుతున్నట్లుగా ఆలయ అనువంశిక అర్చక కమిటీ గురువారం తెలిపింది. విశ్వవసు ఉగాది రోజు, బాల ఆలయం నిర్మాణమునకు భూమి పూజ చేస్తామన్నారు. కార్యక్రమంలో రామాలయ అనువంశిక అర్చక కమిటీ సభ్యులు సింహాచలం జగన్మోహన్‌స్వామి, సింహాచలం హరికృష్ణ స్వామి, సింహాచలం ప్రభాకరాచార్యులు, సింహాచలం మురళి మేహన చార్యులు, సింహాచలం నరేందర్ స్వామి, సింహాచలం విశ్వ మెహన్, తదితరులు పాల్గొన్నారు.

నేదునూరు ప్రభుత్వ పాఠశాలకు ప్రింటర్ అందజేత



నవతెలంగాణ - తిమ్మాపూర్

మండలంలోని నేదునూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గ్రామ వాస్తవ్యుడు ఎడమ రంగారెడ్డి హెచ్‌పీ లేజర్ జెట్ ప్రింటర్‌ను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చీటీ లక్ష్మణరావు, జాకీర్ హుస్సేన్, ఘని, శంకర్, విజయలక్ష్మి, మంజుశ్రీ, శ్రీనివాస్, శ్వేత పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ - గంగాధర

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వ ఆమోదం తెలపడాన్ని హర్షిస్తూ గంగాధర మండలం మధురానగర్ చౌరస్తాలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, నాయకులు దుబ్బాసి బుచ్చయ్య, జాగిరపు శ్రీనివాస్‌రెడ్డి, రామిడి రాజిరెడ్డి, దోర్నాల శ్రీనివాసరెడ్డి, వేముల భాస్కర్, కొలెపాక స్వామి, దూలం వీరేశం, దీకొండ మధు, గరిగంటి కరుణాకర్, ముచ్చె శంకర్, తాళ్ల శ్రీనివాస్, పడాల రాజయ్య, అట్ల రాజిరెడ్డి, కంటం శ్రీనివాస్ పాల్గొన్నారు.

జమ్మికుంట మున్సిపల్ కమిషనర్‌ను అభినందించిన ప్రణవ్

నవతెలంగాణ - జమ్మికుంట

తెలంగాణ రాష్ట్రంలో ఆస్తిపన్ను 100 శాతం వసూలు చేసి మొదటి స్థానం సాధించిన జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్, మున్సిపల్ సిబ్బందిని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఒడితల ప్రణవ్ బాబు గురువారం ఫోన్ చేసి అభినందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో మరో రికార్డు అని తెలిపారు. ఇదే పంథాను పథకాల అమలు,సంక్షేమ పథకాల్లో కొనసాగించాలని కోరారు. వేసవిలో తాగునీటి విషయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ప్రత్యేక చొరవ తీసుకోవాలని తెలిపారు.

50శాతం రాయితీపై మహిళా రైతులకు వ్యవసాయ పనిముట్లు

ఏవో మొహమ్మద్ ఖాదర్ హుస్సేన్

నవతెలంగాణ - జమ్మికుంట

ఎస్‌డబ్ల్యూఏఎం పథకంలో భాగంగా జమ్మికుంట మండలంలోని మహిళా రైతులకు లక్ష రూపాయలలోపు విలువ గల బ్యాటరీ స్ప్రేయర్స్ ,పవర్ స్ప్రేయర్స్, రోటోవాటర్స్ ఎంబి ప్లవ్, కల్టివేటర్స్, కేజీ వీల్స్ 50వాతం రాయితీపై అందుబాటులో ఉన్నాయని జమ్మికుంట వ్యవసాయ అధికారి మహమ్మద్ ఖాదర్ హుస్సేన్ తెలిపారు. ఆసక్తిగల మహిళ రైతులుదరఖాస్తు పత్రము, భూమి పాసుబుక్ ,ఆధార్ , ట్రాక్టర్ సంబంధిత పనిముట్లకు పత్రాలు జతపరచి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దరఖాస్తు సంభందిత వ్యవసాయ విస్తరణ అధికారికి, మండల వ్యవసాయాధికారులకు అందజేయవచ్చునని తెలిపారు.

ఎంపీ ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ - జమ్మికుంట

ఎంపీ ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలు ముస్లిం నేతలు గురువారం మండలంలోని బిజిగిరి షరీఫ్ దర్గాలో మైనారిటీ నాయకులు ఎండి నసీరుద్దీన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు మహమ్మద్ పాషా, మహమ్మద్ యాకూబ్ తదితరులున్నారు.

జమ్మికుంట మున్సిపాలిటీ కొత్తపల్లి గ్రామ పరిధి లోని 16వ వార్డు లో ఈటెల ఎలైట్ ఈగల్స్ యూత్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. పల్లపు రవి, శనిగరపు రవి, ప్రశాంత్, రాజేందర్ ,పల్లపు ప్రసాద్, మహేష్, మహేష్ , మహేష్, ఈశ్వర్, సంతోష్, రాజకుమార్, లోకిని శివ తదితరులు పాల్గొన్నారు. కొత్తపల్లెలో గుర్రం పరుశురాములు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు ,పండ్లు పంపిణీ చేశారు. గుర్రం పరుశురాములు, సునీల్ గౌడ్, గౌస్, రవిందర్, వెంకటేష్, మహేష్ పాల్గొన్నారు

నవతెలంగాణ - వీణవంక

మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలు వీణవంక మండల కేంద్రంలో కేక్ కట్ చేసి స్వీట్లు పండ్లు పంపిణీ చేసి నిర్వహించారు. బీజేపీ మండలాధ్యక్షుడు బత్తిని నరేష్ గౌడ్, నాయకులు ఆది రెడ్డి, ముత్యాల రవీందర్, కొండల్‌రెడ్డి, మోటం విష్ణుమూర్తి, దాసరపు ప్రభాకర్, అమృత ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - హుజురాబాద్ టౌన్

మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలు హుజురాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.తెలంగాణ రాష్ట్ర పెరుక సంఘ కార్యదర్శి అంకతి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ పైళ్ల వెంకట్ రెడ్డి, గంగిశెట్టి ప్రభాకర్, సబ్బని రమేష్, గంట సంపత్, బోరగాల సారయ్య, అంకతి సాయి గణేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు నీటిటాంక్ వితరణ



నవతెలంగాణ - జమ్మికుంట

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి గ్రామం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం మద్ది రాజశేఖరం జ్ఞాపకార్థం వారి కుమారులు మద్ది రవికుమార్, మద్ది శివప్రసాద్ గురువారం నీటిట్యాంక్‌ను అందజేశారు. జై హనుమాన్ బ్రిక్స్ అధిపతి పొనగంటి మధు నీటి టాంక్ కొరకు సిమెంట్ గద్దె నిర్మాణానికి సహకరించారు. వాసవి క్లబ్ జాతీయ అధ్యక్షుడు ఇరుకుల్ల రామకృష్ణ, వాసవి క్లబ్ గవర్నర్ ఇల్లందుల కిషోర్ కుమార్, జమ్మికుంట వాసవిక్లబ్ అధ్యక్షుడు అయితు రమేష్, ప్రధాన కార్యదర్శి జి.వి.సతీష్, కోశాధికారి రేణుకుంట రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా పోచమ్మ బోనాలు



నవతెలంగాణ - తిమ్మాపూర్

మండలంలోని రామకృష్ణకాలనీ గ్రామంలో శ్రీ మల్లికార్జునస్వామి పట్నాల్లో భాగంగా గురువారం ఉదయం యాదవ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు నిర్వహించారు. గ్రామంలోని కులస్తులు ఇంటికో బోనంతో ఆలయానికి చేరుకుని మొక్కులు చెల్లించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ పోలం అంజి యాదవ్, సంఘం అధ్యక్షుడు ఆవుల ఓదేలు, సంఘ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

11వ రోజుకు కొనసాగిన రిలే నిరాహార దీక్ష



నవతెలంగాణ - తిమ్మాపూర్

మహనీయుల విగ్రహాల ముసుగులు తొలగించాలని డిమాండ్ చేస్తూ తిమ్మాపూర్ పొలిటికల్ జేఏసి ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష గురువారం 11వ రోజు కొనసాగింది. దీక్షలో జేఏసీ కన్వీనర్ వంతడుపుల సంపత్, జేఏసీ సభ్యులు మాతంగి శంకర్, దుంద్ర రాజయ్య, కనకం రాములు,పాశం అశోకొరెడ్డి, మాజీ సర్పంచ్ వడ్లూరి శంకర్, మాజీ ఎంపీటీసీ కనకం కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.